



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 207 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 3 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 207 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 3 APRIL 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# నేను ఏది నమ్ముతానో అదే పాటిస్తాను

**తాడేపల్లిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జగన్ సమావేశం**

**విలువలు, విశ్వసనీయతను నమ్మే వ్యక్తిని నేను అంటూ జగన్ ప్రసంగం**

**పార్టీ కూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నానని వెల్లడి**

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత జగన్ తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వ ఆగడాలను ధైర్యంగా ఎదుర్కొన్నారంటూ వారిని ఆయన అభినందించారు. "మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని. నేను అలాగే ఉంటాను, పార్టీకూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను. నేను ఏది నమ్ముతానో అదే పాటిస్తాను" అని స్పష్టం చేశారు. "ఉప ఎన్నికల్లో మీరు చూసిన తెగువకు, ధైర్యానికి హాట్సాఫ్. మొత్తం 50 చోట్ల ఎన్నికలు జరిగితే, 39 స్థానాలు వైఎస్సార్‌సీపీ గెలిచింది. కార్యక ర్తలు తెగింపు చూపారు. తెలుగుదేశం పార్టీకి ఈ స్థానా ల్లో ఎక్కడా గెలిచే నంబర్లు లేవు. వారికి సంఖ్యా బలం లేనే లేదు. కానీ... భయాందోళనల మధ్య ఈ ప్రభు త్వం ఎన్నికలు నిర్వహించాలనుకుంది. పోలీసుల తో భయపెట్టి, బెదిరించారు. ఇన్ని సంవత్సరాలు ముఖ్య మంత్రిగా ఉన్నానని చెప్పుకుంటున్న చంద్రబాబుకి బుద్ధిలేదు. వాస్తవంగా ఈ ఎన్నికలను టీడీపీ వదిలే యాలి. కానీ అధికార అహంకారంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని చూశారు. నిజంగా ఇది ధర్మమే నా? న్యాయమేనా?" అని ప్రశ్నించారు. తిరుపతి మున్సిపల్ ఉప ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, విశా ఖపట్నంలో అవిశ్వాస తీర్మానం ద్వారా అక్రమాలకు పాల్పడుతున్నారని జగన్ ఆరోపించారు. రామగిరిలో



10కి తొమ్మిది ఎంపీటీసీ స్థానాలు వైసీపీ గెలుచుకున్నా ఎన్నికలు జరగకుండా అడ్డుకుంటున్నారని, పోలీసులే ఎంపీటీసీలను కిడ్నాప్ చేస్తున్నారని ఆయన అన్నారు. బీసీ నాయకుడు లింగమయ్యను చంపేశారని ఆరోపించారు. ప్రతి నియోజకవర్గంలో

వివరాలు 2లో..

## అనుచిత పోస్టింగ్‌లపై కేసులు నమోదు చేయడం లేదు




పెన్ పవర్ డెస్క్: సోషల్ మీడియాలో అనుచిత పోస్టింగ్‌లపై పోలీసులు కేసులు నమోదు చేయడం లేదని వైయస్ఆర్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు కోర్టును ఆశ్రయించారు. సోషల్ మీడియాలో వైయస్ జగన్, తన కుటుంబ సభ్యులపై ఐ టీడీపీ అసభ్యంగా పోస్టులు పెట్టిందని ఆయన వేసిన రిట్ పిటిషన్‌పై

వివరాలు 2లో..

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు...

**సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు**



- ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా నాగబాబు ఏకగ్రీవం
- నాగబాబుతో ప్రమాణ స్వీకారం చేయించిన మండలి చైర్మన్ మోషేన్ రాజు
- సతీసమేతంగా చంద్రబాబును కలిసిన నాగబాబు

వివరాలు 2లో..

## ప్రజల్ని ఏప్రిల్ ఫూల్ చేసిన చంద్రబాబు




- ప్రతినెలా పెన్షన్ల పంపిణీ పేరుతో ఆర్భాటపు ప్రచారం
- పదినెలల్లో 3 లక్షల పెన్షన్లు కట్ చేశారు
- కూటమి పాలనపై మాజీ మంత్రి ఆర్కే రోజా ఫైర్
- అన్ని వర్గాలను నమ్మించి దారుణంగా మోసం చేస్తున్న చంద్రబాబు
- హామీల అమలు చేతకానప్పుడు సీఎం పదవి నుంచి దిగిపోవాలి
- చంద్రబాబు పాలనపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత
- డైవర్ట్ చేసేందుకే వైయస్ఆర్‌సీపీ నాయకుల మీద అక్రమ కేసులు
- మాజీ మంత్రి ఆర్కే రోజా ఆగ్రహం

పెన్ పవర్ డెస్క్: నమ్మించి మోసం చేయడంలో ఆరితేరిన చంద్రబాబు రాష్ట్ర ప్రజలను ఏప్రిల్ ఫూల్ చేశారని మాజీ మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో

వివరాలు 2లో..

## లోక్‌సభలో వక్ఫ్ బిల్లుపై వాడీవేడిగా చర్చ...

**విపక్షాలకు దీటుగా బదులిచ్చిన అమిత్ షా**



- లోక్ సభలో వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టిన కేంద్రం
- చర్చకు అనుమతి ఇచ్చిన స్పీకర్ ఓం బిర్లా
- విపక్షాల అభ్యంతరాలు

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్: వక్ఫ్ చట్ట సవరణ బిల్లు-2025ను కేంద్ర ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశపెట్టింది. ఈ కీలక బిల్లుపై లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా సభలో చర్చకు అనుమతించారు. విపక్ష సభ్యుల అభ్యంతరాలు... కేంద్ర హెూంమంత్రి అమిత్ షా దీటైన సమాధానాలు...

## లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లు...

**విపక్షాలపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు**



- వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన మంత్రి కిరణ్ రిజిజు
- బిల్లులో లేని అంశాలను లేవనెత్తి ప్రజలను విపక్షాలు తప్పుదోవ పట్టించాయన్న మంత్రి
- మైనారిటీల్లో అనవసర భయాలను సృష్టిస్తున్నారని మండిపాటు

పెన్ పవర్ డెస్క్:వివాదస్పద వక్ఫ్ (సవరణ) బిల్లు ఎట్టకేలకు లోక్‌సభ ముందుకు వచ్చిం ది. విపక్షాల నిరసనల నడుమ బుధవారం మధ్యాహ్నం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం

వివరాలు 2లో..

## మధురవాడలో ప్రేమోన్మాది ఘాతుకం... హెూంమంత్రి అనిత దిగ్భ్రాంతి

- విశాఖ స్వయంకృషి నగర్ లో ఓ తల్లీకూతురుపై ప్రేమోన్మాది నవీన్ దాడి
- తల్లి లక్ష్మి మృతి... కుమార్తె దీపిక పరిస్థితి విషమం
- దీపికను ప్రేమ పేరుతో వేధిస్తున్న నవీన్

వివరాలు 2లో..



## తప్పుడు ప్రచారాలు చేస్తే సహించను... రెడ్ బుక్ లోకి ఎక్కిస్తా

- సీబీఎన్ పీ4 విధానానికి రిలయన్స్ సీబీజీ ప్లాంట్లతో నాంది అన్న మంత్రి
- అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ సింగిల్ టార్గెట్‌గా వెల్లడి
- కనిగిరి ప్రాంతంలోనే 50 సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామన్న లోకేశ్
- త్వరలోనే కనిగిరి ట్రిపుల్ ఐటీకి శంకుస్థాపన చేస్తామని వ్యాఖ్య
- రిలయన్స్ సీబీజీ ప్లాంట్లతో 2.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలన్న మంత్రి

వివరాలు 2లో..



## శ్రీవారిని దర్శించుకున్న ముఖేశ్ అంబానీ తనయుడు ఆకాశ్

- వీఐపీ విరామ సమయంలో స్వామి వారిని దర్శించుకున్న ఆకాశ్ అంబానీ
- దర్శనం అనంతరం వేదాశీర్వచనం అందించిన అర్చకులు
- గోపూజ చేసి గోమాతకు దాణా అందించిన ఆకాశ్ అంబానీ



పెన్ పవర్ డెస్క్:కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ పెద్ద కుమారుడు ఆకాశ్ అంబానీ దర్శించుకున్నారు. ఈరోజు ఉదయం వీఐపీ విరామ సమయంలో ఆయన స్వామి వారిని దర్శించుకున్నారు

వివరాలు 2లో..

## సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రారంభమైన టీటీడీ సమావేశం

- చంద్రబాబుతో సమావేశమైన టీటీడీ పెద్దలు బీఆర్ నాయుడు, శ్యామలరావు, వెంకన్న చౌదరి
- టీటీడీకి పలు సూచనలు చేయనున్న చంద్రబాబు
- వివిధ అంశాలను చంద్రబాబు దృష్టికి తీసుకెళతామన్న బీఆర్ నాయుడు

పెన్ పవర్ డెస్క్:సచివాలయంలో సీఎం చంద్రబాబు గారి అధ్యక్షతన టీటీడీ సమావేశం ప్రారం భమైంది. ఈ సమావేశానికి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు,ఈఓ శ్యామలరావు, జేఈవో వెంకన్న చౌదరి తదితర అధికారులు హాజరయ్యారు. వేసవి దృష్ట్యా తిరుమలలో



వివరాలు 2లో..

## క్షీణించిన లాలూ ప్రసాద్ యాదవ్ ఆరోగ్యం

- హై బ్లడ్ షుగర్ తో బాధపడుతున్న లాలూ
- ఉదయం ఆరోగ్యం విషమించినట్టు వార్తలు
- పాట్నాలోనే ఓ ఆసుపత్రిలో చేరిన వైనం

పెన్ పవర్ డెస్క్:ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ ఆరోగ్య పరిస్థితి ఈ ఉదయం క్షీణించడంతో వైద్య పరీక్షలు, చికిత్స కోసం హుటాహుటిన ఢిల్లీకి తరలించాలని భావించారు. అయితే ఆయన ఆరోగ్య పరిస్థితి మరింత దిగజారడంతో ఆయనను పాట్నాలోని పరాస్ ఆసుపత్రిలో చేరారు. లాలూ ప్రసాద్ యాదవ్ గత కొంతకాలంగా హై బ్లడ్ షుగర్ తో బాధపడుతున్నారు. పాట్నాలో సాధారణ వైద్య పరీక్షలు, చికిత్స చేయించారు. అయినప్పటికీ లాలూ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడలేదు. ఇవాళ ఆయన చేతికి బ్యాండేజీ ఉండటం కనిపించింది. 2022లో ఆయన సింగపూర్‌లో కిడ్నీ మార్పిడి చేయించుకున్నారు.

వివరాలు 2లో..



## కొన్ని పార్టీల నాయకత్వం ఐదుగురి చేతుల్లోనే ఉంటుంది

- వక్ఫ్ సవరణ బిల్లుపై సభలో చర్చ సందర్భంగా అమిత్ షా వర్సెస్ అఖిలేశ్ యాదవ్
- ప్రపంచంలోని అతిపెద్ద పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకోలేకపోతోందని అఖిలేశ్ ఎద్దేవా
- కుటుంబ పార్టీల నుంచి ఎన్నుకోవడం సులభమే అన్న అమిత్ షా
- 13 కోట్ల మంది సభ్యుల నుంచి అధ్యక్షుడి ఎన్నికకు సమయం పడుతుందని వ్యాఖ్య




పెన్ పవర్ డెస్క్:కొన్ని పార్టీల నాయకత్వం కేవలం ఐదుగురి చేతుల్లోనే ఉంటుందని, వారి నుండే అధ్యక్షుడు వస్తారని, కానీ బీజేపీలో ఒక ప్రక్రియ ఉంటుందని, 12 నుంచి 13 కోట్ల పార్టీ సభ్యుల నుంచి ఒకరిని ఎంపిక చేసుకోవాలని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# మోడీ రిటైర్మెంట్ చర్చ-రచ్చ

ప్రధాని మోడీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయ సందర్శన దేశ రాజకీయాల్లో చర్చనీయాశంగా మారింది. బీజేపీ రాజ్యాంగం ప్రకారం 2025 సెప్టెంబర్లో మోడీ ప్రధాని పదవి నుంచి దిగిపోవచ్చని.. ఈ విషయం చెప్పేందుకు ఆయన ఆర్ఎస్ఎస్ పెద్దలను కలిశారని శివసేన ఎంపీ సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలు పొలిటికల్ సర్కిల్స్?లో కొత్త చర్చకు తెరలేపాయి. అంతేకాకుండా ఆర్ఎస్ఎస్ మోడీ వారసుడిని ఎంపిక చేసే పనిలో నిమగ్నమైందన్న రౌత్ కామెంట్స్? బీజేపీ వర్గా?ల్లోనూ హాట్ టాపిక్?గా మారాయి. నిజంగానే మోడీ ప్రత్యమ్నాయానికి ఆర్ఎస్ఎస్ కసరత్తు మొదలుపెట్టింది..? అదే నిజం అయితే ఎవరికీ అవకాశం దక్కుతుంది..? అన్న చర్చలు ఊపందుకున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ రిటైర్ అవుతున్నారని ఉద్ధవ్ బాల్ థాకరే నేతృత్వంలోని శివసేన పార్టీ నేత సంజయ్ రౌత్ అన్నారు. "మోదీ సెప్టెంబర్ నెలలో రిటైర్ అవుతున్నారు. అందుకే ఆయన ఈ 10-11 ఏళ్లలో ఎన్నడూ లేనిది కొత్తగా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. అక్కడే తన రిటైర్మెంట్ ప్లానింగ్ కోసం అప్లికేషన్ పెట్టుకున్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను కలిసి టాటా బైబై చెప్పడానికే మోదీ అక్కడికి వెళ్లారు" అని సంజయ్ అభిప్రాయపడ్డారు. అంతేకాదు... దేశ నాయకత్వంలో, బీజేపి నాయకత్వంలోనూ ఆర్ఎస్ఎస్ కూడా మార్పును కోరుకుంటోంది అని మరో బాంబు పేల్చారు ప్రధానిగా మోదీ సమయం అయిపోయిందని సంజయ్ రౌత్ అన్నారు. ఆర్ఎస్ఎస్ కూడా కేంద్రంలో, బీజేపిలో నాయకత్వ మార్పును కోరుకోవడమే అందుకు కారణంగా ఆయన చెప్పారు. మోదీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం పర్యటన గురించి సోమవారం ముంబైలో మీడియాతో మాట్లాడుతూ సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేశారు. అప్పుడు వాజ్‌పేయ్... ఇప్పుడు మోదీ ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం నాగపూర్ పర్యటనకు వచ్చారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు కేశవ్ బలిరాం హెగ్డేవార్ జ్ఞాపకార్థం నిర్మించిన హెగ్డేవార్ స్మృతి మందిర్‌కు వెళ్లి ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి ఆ సంస్థ అధినేత మోహన్ భగవత్‌ను కలిసి కాసేపు ముచ్చటించారు. ఇలా ప్రధాని స్థాయిలో ఉన్న వారు ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శించడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో అప్పటి ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి కూడా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఇక్కడికి వచ్చారు. ఇప్పుడు మోదీ కూడా రావడాన్ని ఆయన రిటైర్మెంట్ ప్లాన్స్‌కు ముడిపెడుతూ సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేశారు. సంజయ్ రౌత్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రధాని మోదీతో పాటు బీజేపి అధినాయకత్వం ఎలా స్పందిస్తుందనేదే ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఆర్ఎస్ఎస్, బీజేపి స్నేహం ఆర్ఎస్ఎస్ బీజేపీకి అనుబంద సంస్థగా పనిచేస్తోన్న సంగతి తెలిసిందే. బీజేపిలో పెద్ద పెద్ద నాయకులుగా ఎదిగిన వారిలో చాలామంది నాయకులు ఒకప్పుడు ఆర్ఎస్ఎస్‌లో చేరి అక్కడ అంచెలంచెలుగా ఎదిగిన వారే. ముఖ్యంగా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపి గెలుపులో ఆర్ఎస్ఎస్ పాత్ర ఎంతో కీలక పాత్ర పోషించిందని బీజేపి నాయకులే అంగీకరించారు. అంతేకాదు... బీజేపి నాయకత్వంపై ఆర్ఎస్ఎస్ ప్రభావం ఉంటుంది అనే విమర్శలు కూడా ఉన్నాయి. తాజాగా సంజయ్ రౌత్ వ్యాఖ్యలు కూడా అందులోంచి వచ్చినవే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మోడీ తర్వాత ప్రధాని రేసులో యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ ముందు వరుసలో ఉన్నట్లు కమలం పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో ప్రధాని పదవి.. తన రాజకీయ భవిస్యత్?పై సీఎం యోగి ఆదిత్య నాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు పార్టీ హై కమాండ్ నుంచి అనుకూల సంకేతాలు ఉన్నాయా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. రాజకీయాలు నాకు పూర్తి కాల ఉద్యోగం కాదని.. నేను ఒక యోగినని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం నేను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని. పార్టీ హైకమాండ్ నన్ను ఉత్తరప్రదేశ్ ప్రజల కోసం ఇక్కడ ఉంచింది. రాజకీయాలు నాకు పూర్తి ఉద్యోగం కాదు. ప్రస్తుతం నేను ఇక్కడ పనిచేస్తున్నా. దీనికి కూడా ఒక కాలపరిమితి ఉంటుంది. కానీ వాస్తవానికి నేను ఒక యోగిని" అని పేర్కొన్నారు. అలాగే బీజేపీ హై కమాండ్?తో తనకు విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపైన యోగి క్లారిటీ ఇచ్చారు. బీజేపీ పెద్దలతో తనకు ఎలాంటి విభేదాలు లేవని.. అదంతా ఫేక్ ప్రచారమని కొట్టిపారేశారు. పార్టీ అధిష్టానమే నాకు సీఎం పదవి ఇచ్చింది. అలాంటప్పుడు కేంద్ర నాయకులతో నాకు విభేదాలు ఉంటే నేను ఇక్కడ సీఎం పదవిలో ఎలా ఉంటానని ప్రశ్నించారు. ప్రధాని మోడీ పీఎం హోదాలో తొలిసారి 2025, మార్చి 30న మహారాష్ట్ర నాగ్?పూర్?లోని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు కేశవ్ బలిరామ్ హెడ్గేవార్‌కు ఆయన నివాళు లర్పించారు. ఆర్ఎస్ఎస్ భారతదేశ సాంస్కృతిక, సైద్ధాంతిక వారసత్వాన్ని సూచించే మహా వృక్షమని అభివర్ణించారు. అలాగే.. నాగ్?పూర్?లో దివంగత ఖీూ చీఫ్ మాధవరావు సదాశివరావు గోల్వాల్కర్ అలియాస్ గురూజీ జ్ఞాపకార్థం స్థాపించిన మాధవ్ నేత్రాలయ ప్రీమియం సెంటర్?కు ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు.

## ప్రజల్ని ఏప్రిల్ ఫూల్ చేసిన చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

ఏ ముఖ్యమంత్రయినా ఒక పథకాన్ని ఒక్కసారే ప్రారంభిస్తారు, కానీ మన రాష్ట్రంలో చంద్రబాబు ప్రతినెలా పెన్షన్ల ప్రారంభం అంటూ ప్రచార యావతో వెంపర్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నిజంగా పండుటాకుల పట్ల అంత ప్రేమ ఉంటే, కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ పదినెలల్లోనే దుర్మార్గంగా మూడు లక్షల పెన్షన్లను ఎందుకు తొలగించారో చంద్రబాబు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

## సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రారంభమైన టీటీడీ సమావేశం

- మొదటి పేజీ తరువాయి

తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చంద్రబాబు పలు సూచనలు చేయనున్నారు. తిరుమలలో పెండింగ్ అంశాలపై చర్చించనున్నారు. సీఎం చంద్రబాబు టీటీడీ పూర్తిస్థాయి ప్రక్షాళన, అభివృద్ధి తో పాటు.... తిరుమల పవిత్రత పెంపుదలపై సమీక్ష నిర్వహించనున్నారు. ఈ మేరకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.

ఏఐ టెక్నాలజీ తో శ్రీవారి దర్శనం, వసతి తదితర సదుపాయాల కల్పన, అన్యమత ఉద్యోగులను ప్రభుత్వశాఖలకు బదిలీ చేయడం... దేశ, విదేశాల్లో శ్రీవారి ఆలయాలు నిర్మాణం... గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారం జరిగిన నిధులు కేటాయింపులు... ఏళ్ల తరబడి పాతుకుపోయిన అధికారులు బదిలీలు తదితర కీలక అంశాలను తాము ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళతామని బీఆర్ నాయుడు వివరించారు.

# తప్పుడు ప్రచారాలు చేస్తే సహించను... రెడ్ బుక్ లోకి ఎక్కిస్తా

**పెన్ పవర్ డెస్క్:** సీఎం చంద్రబాబునాయుడు చెప్పిన పీ4 విధానానికి రిలయన్స్ సీబీజీ ప్లాంట్స్ నాంది కాబోతున్నాయని, పేదరికం లేకుండా చేయడంలో ఇదొక ముఖ్యమైన అడుగు కాబోతోందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పిసిపల్లి మండలం దివాకరపురంలో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటుకు మంత్రి లోకేశ్ బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ప్రసంగించారు.

**నైపర్ గడ్డితో గ్యాస్**

ఎటువంటి నీటివసతి లేని మెట్టప్రాంతంలోని రైతులకు ఈ ప్లాంట్స్ ద్వారా పెద్ద ఎత్తున మేలు జరుగుతుంది. నైపర్ గడ్డితో గ్యాస్ తయారు చెయ్యబోతున్నారు. ప్రభుత్వ భూములకు 15 వేలు, రైతుల భూములకు రూ. 31 వేలు కౌలు కూడా ఇవ్వబోతున్నారు. రైతులే గడ్డి పెంచి ఇస్తే టన్నుకు నిర్ణీత ధర చెల్లిస్తారు. రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేసే సీబీజీ ప్లాంట్లన్నీ పూర్తిస్థాయిలో పనిచేస్తే ఏటా 110 లక్షల మెట్రిక్ టన్నుల ఆర్గానిక్ ఎరువు కూడా తయారు అవుతుంది. ఈ ప్లాంట్ల ద్వారా గ్రామీణ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు రాబోతున్నాయి. నేను ప్రకాశం జిల్లా వచ్చిన ప్రతీ సారి మీరు చూపించే ప్రేమ, ఆప్యాయత నేను మర్చిపోలేను. ప్రకాశం జిల్లాలో పేదరికం లేకుండా చెయ్యడమే మా లక్ష్యం. రానున్న అయిదేళ్లలో ఆ లక్ష్యాన్ని సాధించి తీరుతాం.

**సీబీజీ హబ్ గా మారనున్న కనిగిరి**

ఏపీలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్స్ పెట్టడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. ఈ రంగంలో 65 వేల కోట్ల పెట్టుబడి పెట్టబోతోంది. దీని ద్వారా 500 ప్లాంట్లు పెట్టడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. తద్వారా 2.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి. ప్రకాశం, అనంతపురం, చిత్తూరు, కడపలో 5 లక్షల ఎకరాల బీడు భూమిని వినియోగంలోకి తీసుకురాబోతున్నాం. నేను యువగళం ప్రకాశం జిల్లాకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాను. రిలయన్స్ మొదటి సీబీజీ ప్లాంట్ ను కనిగిరిలో ప్రారంభించాను. ప్రకాశం జిల్లాలో ఐదు వేల ఎకరాలు బీడు భూములు ఇచ్చాం. కనిగిరిలో 497 ఎకరాలు కేటాయించాం. కనిగిరి ప్లాంట్ రిలయన్స్ సీబీజీ ప్లాంట్ హబ్ గా మారబోతుంది. ఇక్కడే ఐదు ప్లాంట్స్ రాబోతున్నాయి.

**ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది**

ఉమ్మడి ప్రకాశం జిల్లా అంటే నాకు మొదట గుర్తొచ్చేది పౌరుషం, ప్రేమ. ఇక్కడి ప్రజలకు పౌరుషం ఎక్కువే, ప్రేమ ఎక్కువే. ప్రకాశం జిల్లా ప్రజలకు టీడీపీ అన్నా, చంద్రబాబు అన్నా ఎనలేని ప్రేమ. 2019లో ఎదురుగాలి ఉన్నా టీడీపీని నాలుగు సీట్లలో గెలిపించారు. 2024 లో 10 సీట్లలో టీడీపీ అభ్యర్థులకు ఘన విజయాన్ని చేకూర్చారు. యువగళం పాదయాత్ర చేసినప్పుడు ఇక్కడ ప్రజల కష్టాలు చూశాను. ప్రకాశం జిల్లాలో యువగళం ఒక ప్రభంజనంగా మారింది. నేను ఆ రోజే చెప్పా, మీరు చూపించిన ప్రేమకు రెండింతలు తిరిగి ఇస్తానని. ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది అని. 2014లో రాష్ట్ర విభజన జరిగింది. కట్టు బట్టలతో మనం ప్రయాణం ప్రారంభించాం. అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా ప్రకటించాం. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండాగా పనిచేశాం. అనంతపురంను ఆటోమొబైల్ హబ్ చేశాం. చిత్తూరు, కడపలో ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీలు తీసుకొచ్చాం. కర్నూలుకు రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీలు తీసుకొచ్చాం. ప్రకాశం జిల్లాకు అతి పెద్ద పేపర్ మిల్ తీసుకొస్తే ఆ కంపెనీని గత ప్రభుత్వం రానివ్వలేదు. ఉభయగోదావరి జిల్లాలను ఆక్వా రంగంలో నంబర్-1 గా నిలబెట్టాం. ఉత్తరాంధ్రను ఐటీ, ఫార్మా హబ్ గా తయారు చేశాం.

**గత అయిదేళ్ల పాలనంతా విధ్వంసమే!**

2019 నుంచి 2024 వరకూ ఏం జరిగిందో మీరంతా చూశారు. రాష్ట్రంలో విధ్వంస పాలన నడిచింది. కొత్త కంపెనీలు తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను తరిమేశారు. లులూ, అమర్ రాజా, హెచ్ఎస్బీసీ, జాకీ లాంటి అనేక కంపెనీలను బెదిరించి బయటకు పంపేశారు. నేను ఆ రోజే ఛాలెంజ్ చేశా... మీరు తెచ్చిన ఒక్క కంపెనీ పేరు చెప్పండి అని. ఇప్పటి వరకూ ఆ సైడ్ నుంచి సౌండ్ లేదు. దేశంలో ఏ పార్టీ చేయని సాహసం మేం చేశాం. ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని చెప్పిన దమ్మున్న పార్టీ టీడీపీ. ఆ హామీ ఇచ్చే నేను అనేక మందితో మాట్లాడాను. అందరూ నీ ధైర్యం ఏంటి అని అడిగారు.

నా ధైర్యం ఒక్కటే... నా బ్రాండ్ ఒక్కటే దటీజ్ సీబీఎన్ అని చెప్పా. 2024లో సైకో పాలనకు బైబై చెప్పి రాష్ట్ర ప్రజలు ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. గెలిచిన మొదటి రోజు నుంచే ఉద్యోగాల వేట మొదలుపెట్టాం. యువగళం పాదయాత్ర నాలో మార్పు తెచ్చింది. జీడీ నెల్లూరు నియోజకవర్గంలో పాదయాత్ర సమయంలో ఒక కుగ్రామంలో ఒక తల్లి రోడ్డుపై బోండాలు వేస్తోంది. ఆకలివేస్తోంది, బోండాలు పెట్టమని అడిగా. ఆమెను ఏం కావాలని అడిగాను. మద్యానికి బానిసై నా భర్త చనిపోయాడు, 30ఏళ్లుగా టిఫిన్ కొట్టుపెట్టుకుని జీవనం సాగిస్తున్నా. ఇద్దరు బిడ్డలను చదివిస్తున్నా, వారికి ఉద్యోగాలు కావాలని కోరింది. మరుసటిరోజే సీఎం చంద్రబాబుకు ఫోన్ చేసి మ్యానిఫెస్టోలో మొదటిహామీగా 20 లక్షల ఉద్యోగాలు పెట్టాలని కోరాను.

## మధురవాడలో ప్రేమోన్మాది ఘాతుకం... హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి

**పెన్ పవర్ డెస్క్:** విశాఖపట్నం మధురవాడలో ఈ మధ్యాహ్నం ప్రేమోన్మాది ఘాతుకానికి పాల్పడ్డాడు. ఇక్కడి స్వయంకృషి నగర్ లో ప్రేమోన్మాది ఓ తల్లీకూతురుపై కత్తి దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో ఒక మహిళ మృతి చెందగా, ఆమె కుమార్తె తీవ్రంగా గాయపడింది. మధురవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నవీన్ అనే యువకుడు డిగ్రీ చదువుతున్న దీపిక అనే యువతి ఇంటికి వెళ్లి ఆమెపై కత్తితో దాడి చేశాడు. అడ్డుకోబోయిన దీపిక తల్లి లక్ష్మి (43)ని కూడా నవీన్ కత్తితో పొడవడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్రంగా గాయపడిన దీపికను స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు నవీన్ కోసం గాలిస్తున్నారు. ప్రేమ పేరుతో నవీన్ గత కొంతకాలంగా దీపికను వేధిస్తున్నాడని సమాచారం. దాడి జరిగిన వెంటనే నవీన్ పరారయ్యాడు. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. మధురవాడలో జరిగిన ఈ ప్రేమోన్మాది దాడి ఘటనపై హోంమంత్రి అనిత తీవ్రంగా స్పందించారు. విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చితో ఫోన్లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. యువతి తల్లి మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితురాలు దీపికకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రేమోన్మాదిని త్వరగా పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఆదేశించారు.

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు...

**పెన్ పవర్ డెస్క్:** ఇటీవల ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఇవాళ నాగబాబు ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. ఏపీ శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు... నాగబాబుతో ప్రమాణ స్వీకారం చేయించారు. మండలి చైర్మన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, జనసేన నేతలు హాజరయ్యారు. శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని... భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతానని... అంటూ నాగబాబు ప్రమాణం చేశారు. అనంతరం నాగబాబు సతీసమేతంగా ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. నాగబాబు, పద్మజ దంపతులు సీఎం కార్యాలయానికి వెళ్లి చంద్రబాబుకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు... నాగబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. నాగబాబుకు శాలువా కప్పి, వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు.

## క్షీణించిన లాలూ ప్రసాద్ యాదవ్ ఆరోగ్యం

- మొదటి పేజీ తరువాయి

ఆయన కుమార్తె రోహిణి ఆచార్య కిడ్నీని దానం చేశారు. 2024 సెప్టెంబరులో ముంబైలో యాంజియోప్లాస్టీ చేయించుకున్నారు. 2014లో ముంబైలోని ఒక ఆసుపత్రిలో ఆయనకు ఓపెన్-హార్ట్ సర్జరీ జరిగింది.గత నెలలో లాలూ ప్రసాద్ యాదవ్ వక్ఫ్ సవరణ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. మార్చి 26న ఆయన గార్డెనిబాగ్ వద్ద బిల్లుకు వ్యతిరేకంగా జరిగిన నిరసనలో పాల్గొన్నారు. ఆ తరువాత ఆయన బహిరంగంగా కనిపించలేదు. ఇదిలా ఉండగా, ఆర్జేడీ కార్యకర్తలు, అభిమానులు ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు. 2025లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో లాలూ ప్రసాద్ యాదవ్ ఆరోగ్య పరిస్థితులు ఆర్జేడీ ఎన్నికల వ్యూహాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది.మాజీ రైల్వే మంత్రిగా, బీహార్ ముఖ్యమంత్రిగా పనిచేసిన లాలూ ప్రసాద్ యాదవ్ బీహార్‌లో పలు కులాలు, వర్గాలపై మంచి పట్టు ఉన్న రాజకీయ నేతలలో ఒకరు. ఆయన పార్టీకి మార్గనిర్దేశం చేస్తూ ఉంటారు. ఆయన అనుమతి లేకుండా పార్టీ నాయకులు ఎటువంటి నిర్ణయం తీసుకోరు. లాలూ ప్రసాద్ యాదవ్ ఇప్పటికే మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ పేరును ఎన్నికల ముందు పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించారు.

## లోక్‌సభలో వక్ఫ్ బిల్లుపై వాడీవేడిగా చర్చ...

- మొదటి పేజీ తరువాయి

లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా రూలింగ్స్ తో చర్చ వాడీవేడిగా సాగుతోంది. చర్చ సందర్భంగా రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీకి చెందిన ఎన్.కె. ప్రేమచందన్ ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవనెత్తుతూ, ఇక్కడ (లోక్ సభలో) ఒరిజినల్ బిల్లుపై చర్చించడం లేదని ఆక్షేపించారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీకి బిల్లులో కొత్త నిబంధనలను చేర్చే అధికారం ఉందా? అని ప్రశ్నించారు.రూల్ 81ని సస్పెండ్ చేయకపోతే లోక్‌సభకు కూడా కొత్త నిబంధనలను చేర్చే అధికారం లేదని ఆయన వాదించారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ సవరణలను సిఫార్సు చేయగలదు కానీ నేరుగా కొత్త నిబంధనలను చేర్చలేదని ప్రేమచందన్ స్పష్టం చేశారు.దీనికి సమాధానంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకుంటూ, ప్రతిపక్షాల డిమాండ్ మేరకే బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపామని గుర్తు చేశారు. కమిటీ తన అభిప్రాయాలను తెలియజేసిందని, వాటిని క్యాబినెట్ సమీక్షించి ఆమోదించిందని చెప్పారు.ప్రతిప క్షాల అభ్యర్థన మేరకు ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీకి అభిప్రాయాలు చెప్పే అధికారం లేకపోతే దాని ఉనికి అర్థరహితం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లో మాదిరిగా కమిటీలు రబ్బర్ స్టాంపులు కాదని, మార్పులను అంగీకరించకపోతే కమిటీకి అర్థం లేదని షా వ్యాఖ్యానించారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా వక్ఫ్ సవరణ బిల్లు 2025పై మాట్లాడుతూ... ఎం.ఎన్. కౌల్ మరియు ఎస్.ఎల్. షక్ధర్ రచించిన 'పార్లమెంటు యొక్క ఆచరణ మరియు విధానం' అనే ప్రామాణిక గ్రంథాన్ని ఉటంకించారు. కమిటీకి విస్తృత అధికారాలు ఉంటాయని, అది బిల్లును సవరించడమే కాకుండా పునర్నిర్మించగలదని స్పష్టం చేశారు. కమిటీ బిల్లు యొక్క సారాంశం మారకుండా దాని శీర్షికను మార్చవచ్చు లేదా సంక్షిప్త పేరును కూడా ఇవ్వవచ్చు అని స్పీకర్ తెలిపారు. గతంలో ఇతర కమిటీలు కూడా ఇలాంటి సవరణలు చేశాయని ఆయన గుర్తు చేశారు.గత సంవత్సరం పార్లమెంటులో ప్రతిపక్షాల ఆందోళనల మధ్య ప్రవేశపెట్టిన ఈ బిల్లును పరిశీలన కోసం బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపారు. ఫిబ్రవరి 13న కమిటీ తన నివేదికను సమర్పించగా, ఫిబ్రవరి 19న క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, తమ ప్రతిపాదిత సవరణలను తిరస్కరించారని, తమ అసమ్మతి గళాలను నివేదిక నుండి తొలగించారని ప్రతిపక్ష ఎంపీలు ఆరోపించారు.నివేదికల ప్రకారం, కమిటీ ఎన్డీఏ ఎంపీలు ప్రతిపాదించిన 14 మార్పులను అంగీకరించింది, అయితే ప్రతిపక్ష సభ్యులు సూచించిన 44 సవరణలను తిరస్కరించింది. చట్టానికి పేరు మార్చడం, ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డుకు ముఖ్య కార్యనిర్వహణాధికారిగా నియమించడానికి అనుమతించడం, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం ఇద్దరు ముస్లిమేతర సభ్యులను రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు నియమించే నిబంధన చేయడం, వివాదాస్పద ఆస్తి వక్ఫ్‌కు చెందినదా... లేదా ప్రభుత్వానికి చెందినదా అని నిర్ణయించే అధికారాన్ని జిల్లా కలెక్టర్‌కు ఇవ్వడం, "వక్ఫ్ బై యూజర్" అనే భావనను తొలగించడం, చట్టం ప్రారంభమైన ఆరు నెలల్లోపు ప్రతి వక్ఫ్ ఆస్తిని కేంద్ర డేటాబేస్‌లో నమోదు చేయడం, ట్రిబ్యునల్ నిర్ణయం అంతిమం అనే నిబంధనను తొలగించడం వంటి ముఖ్యమైన మార్పులు ఇందులో ఉన్నాయి.వక్ఫ్ నిర్వచనానికి నవీకరణలు చేయడం, నమోదు ప్రక్రియను క్రమబద్ధీకరించడం, వక్ఫ్ రికార్డుల నిర్వహణను మెరుగుపరచడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వంటివి కూడా సవరణ బిల్లులో ఉన్నాయి. వక్ఫ్ చట్టం-1995, నిర్వహణ లోపాలు, అవినీతి మరియు వక్ఫ్ ఆస్తుల ఆక్రమణ వంటి సమస్యలపై విమర్శలు ఎదుర్కొంటోంది. వక్ఫ్ అంటే 'దాతృత్వం' అని అర్థం. ఇది ముస్లింలు మతపరమైన, ధార్మిక లేదా ప్రైవేట్ ప్రయోజనాల కోసం విరాళంగా ఇచ్చిన వ్యక్తిగత ఆస్తి. ఒకసారి వక్ఫ్‌గా ప్రకటించిన తర్వాత, ఆస్తి యొక్క యాజమాన్యం దేవునికి చెందినదిగా పరిగణించబడుతుంది మరియు దాని స్వభావాన్ని మార్చలేము.భారతదేశంలో వక్ఫ్ ఆస్తుల పాలన వివిధ చట్టపరమైన పాలనల ద్వారా అభివృద్ధి చెందింది. ఇది 1995 నాటి వక్ఫ్ చట్టంతో ముగిసింది. ప్రస్తుతం వక్ఫ్ బోర్డులు 9.4 లక్షల ఎకరాల్లో విస్తరించి ఉన్న 8.7 లక్షల ఆస్తులను నియంత్రిస్తున్నాయి. వీటి విలువ సుమారు రూ. 1.2 లక్షల కోట్లు ఉంటుందని అంచనా. ప్రపంచంలోనే భారతదేశంలోనే అతిపెద్ద వక్ఫ్ హోల్డింగ్ ఉంది. సాయుధ దళాలు మరియు భారతీయ రైల్వేల తర్వాత ఈ వక్ఫ్ బోర్డులే దేశంలోనే అతిపెద్ద భూయజమానులుగా ఉన్నాయి.

# నేను ఏది నమ్ముతానో అదే పాటిస్తాను

- మొదటి పేజీ తరువాయి

చంద్రబాబు ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారని జగన్ విమర్శించారు.కుప్పంలో 16 ఎంపీటీసీ స్థానాలకు గాను 16 స్థానాలు వైసీపీ గెలుచుకుందని, అయితే ఆరుగురిని ప్రలోభాలకు గురిచేసి తీసుకెళ్లారని, మిగి లిన 9 మందిని ఎన్నికల కేంద్రానికి వెళ్లనీయకుండా అడ్డుకున్నారని జగన్ ఆరోపించారు. కోరం లేకున్నా గెలిచినట్లు ప్రకటించుకున్నారని ఆయన విమర్శించారు.రాబోయే రోజుల్లో వైసీపీ అఖండ మెజార్టీతో గెలుస్తుందని, కార్యకర్తల కోసం కచ్చితంగా పార్టీ నిలబడుతుందని జగన్ అన్నారు. కోవిడ్ కారణంగా కార్యకర్తలకు తాను చేయాల్సింది చేయలేక పోయానని, జగన్ 2.0లో కార్యకర్తల కోసం గట్టిగా నిలబడతానని హామీ ఇచ్చారు.

## శ్రీవారిని దర్శించుకున్న ముఖేశ్ అంబానీ తనయుడు ఆకాశ్

- మొదటి పేజీ తరువాయి

.ఉదయం ఆలయానికి చేరుకున్న ఆకాశ్‌కు అధికారులు స్వాగతం పలికారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆకాశ్ అంబానీ తిరుమలలోని ఎస్వీ గోశాలను సందర్శించారు. గోపూజ చేసి గోమాతకు దాణా అందించారు.

## లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లు...

- మొదటి పేజీ తరువాయి

మంత్రి రిజిజు మాట్లాడుతూ... మంత్రి మండలి ఆమోదం తర్వాతే బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టినట్టు తెలిపారు. బిల్లుపై విపక్షాలు అనవసరంగా వదంతులు ప్రచారం చేశాయని ఆరోపించారు. బిల్లులో లేని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టించాయని మంత్రి విమర్శించారు.

మైనారిటీల్లో అనవసర భయాలను సృష్టిస్తున్నారని, 1954లో మొదటిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. సవరణ బిల్లుతో ముస్లింలకు ఎలాంటి నష్టం ఉండబోదని కిరణ్ రిజిజు తెలిపారు. యూపీఏ అధికారంలో ఉంటే ఢిల్లీలోని కీలక స్థలాలు వక్ఫ్ సొంతం అయ్యేవని పేర్కొన్నారు. విలువైన భూములను కాంగ్రెస్ వక్ఫ్‌కు కట్టబెట్టిందని ఆరోపించారు. మసీదుల నిర్వహణపై ఈ చట్టం ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపబోదని స్పష్టం చేశారు. వక్ఫ్ చట్ట సవరణలపై ప్రజల అనుమానాలను నివృత్తి చేస్తామన్నారు.

## అనుచిత పోస్టింగ్‌లపై కేసులు నమోదు చేయడం లేదు

- మొదటి పేజీ తరువాయి

ఏపీ హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. తాను ఇచ్చిన ఫిర్యాదుపై ఇన్ పర్సన్‌గా హైకోర్టులో అంబటి రాంబాబు తన వాదనలను వినిపించారు. తాను ఇచ్చిన ఫిర్యాదులపై పోలీసులు కేసు నమోదు చేయలేదని పిటిషన్‌లో అంబటి రాంబాబు పేర్కొన్నారు. %-%పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 5 ఫిర్యాదులు ఇచ్చాను. ఐదో ఫిర్యాదుపై పోలీసులు కేసులు నమోదు చేయలేదు. పోలీసులు ఎందుకు కేసు నమోదు చేయడం లేదు%-% అంటూ అంబటి ప్రశ్నించారు. ఐదో ఫిర్యాదుపై కూడా కేసు నమోదు చేసేలా ఆదేశాలివ్వాలని కోర్టును ఆయన కోరారు. దీనిపై కౌంటర్ దాఖలు చేస్తామని పోలీసుల తరఫు లాయర్ తెలిపారు. తదుపరి విచారణ రెండు వారాలకు కోర్టు వాయిదా వేసింది.

## కొన్ని పార్టీల నాయకత్వం ఐదుగురి చేతుల్లోనే ఉంటుంది

- మొదటి పేజీ తరువాయి

వక్ఫ్ సవరణ బిల్లుపై లోక్‌సభలో జరుగుతోన్న చర్చలో భాగంగా సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, అమిత్ షా మధ్య వాగ్వాదం జరిగింది.ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ అని చెప్పుకునే బీజేపీ తన అధ్యక్షుడిని ఎన్నుకోలేకపోతోందని అఖిలేష్ యాదవ్ ఎద్దేవా చేశారు.

అమిత్ షా స్పందిస్తూ, అఖిలేష్ నవ్వుతూ ఒక విషయం వెల్లడించారని, తాను కూడా నవ్వుతూనే సమాధానం చెబుతానని, కొన్ని పార్టీల నాయకత్వం ఐదుగురి చేతుల్లోనే ఉంటుందని, వారి నుంచి అధ్యక్షుడు వస్తారని కౌంటర్ ఇచ్చారు.ఐదుగురి నుంచే అధ్యక్షుడిని తీసుకుంటారు కాబట్టి మీకు సమయం పట్టదని చురక అంటించారు. మరో పాతికేళ్లు మీరే అధ్యక్షుడిగా కొనసాగుతారని అన్నారు. అందులో మార్పు ఉండదని పేర్కొన్నారు. కోట్లాది మంది నుంచి తాము అధ్యక్షుడిని ఎంపిక చేసుకోవాలి కాబట్టి తమకు సమయం పడుతుందని చెప్పారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# చుక్క నీరైనా మంచినీరు రాకపోయే



- తాగునీటి కొళాయిల్లో మురుకు నీరు మహిళల ఆవేదన
- ప్రతి సంవత్సరం తాగు నీరు ఇబ్బందులు తప్పడం లేదు.

పద్మనాభం. పెన్ పవర్, ఏప్రిల్ :2: మండలంలోని గందవరం గ్రామపంచాయతీలో అధిక జనాభాతో ఉండటం వల్ల ప్రతి సంవత్సరం తాగు నీరు ఇబ్బందులు తప్పడం లేదు. తాగునీటి కొళాయిల్లో మురికి నీరు రావడంతో నీటి కోసం వెళ్లిన మహిళలు బంబేలు ఎత్తుపోతున్నారు. మంచినీరు రాకుండా మురికి నీరు కొంత కాలంగా వస్తుందని మహిళల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుక్క నీరైనా మంచినీరు రాకుండా మురికి నీరు రావడంతో కనీసం ఇంట్లో అంట్లు తోముకోవ డానికి కూడా ఉపయోగప డని నీరు రావడంతో అవస్థలు పడుతున్నామ ని తెలిపారు. ఏప్రిల్ 13 నుంచి పైడితల్లి అమ్మ వారు గ్రామ దేవత పండగ కూడా జరుగుతుం దన్నారు జనాభా ఇంకా పెరుగుతుంది అన్నా రు ఇప్పటికే ఎండలు మండుతున్నాయని. ఇప్పటికైనా అధికారులు కొళాయిలు ద్వారా ఇప్పిం చాలని గ్రామ పెద్దలు కోరుతున్నారు.

# :రెవిన్యూ సదస్సుల్లో 99.34 శాతం పూర్తి

## జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్ 2:** జిల్లాలో 6,246 రెవిన్యూ సదస్సులకు గాను 6,205 సదస్సులను చేపట్టి 99.34 శాతం మేర పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అడిషనల్ సీసీఎల్ఎకు వివరించారు. రెవిన్యూ సదస్సులు, పీజీఆర్ఎస్, రెగ్యులరైజేషన్, నీటి పన్ను తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో అడిషనల్ సీసీఎల్ఎ మరియు సెక్రటరీ డా. ఎన్.ప్రభాకరరెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాల వారీగా ప్రగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంకా 41 రెవిన్యూ సదస్సులు నిర్వహించాల్సి ఉందని, త్వరలో వాటిని నిర్వహించి శత శాతం పూర్తిచేయనున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇప్పటివరకు 29,778 అర్జీలు రాగా, వాటిలో 29,365 పరిష్కరించడం జరిగిందని అన్నారు. మిగిలిన 413 అర్జీలు పరిష్కార దశలో ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ వీడియో సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలే ధ్యేయం..

**బీటీ రోడ్డు ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర శిశు,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి**





**కురుపాం /పాచిపెంట, పెన్ పవర్, (పార్వతీపురం మన్యం), ఏప్రిల్ 2 :** ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. పాచిపెంట మండలం కేరంగి పంచాయతీ నందేడువలస – కోదివలస బీ.టీ రోడ్డును మంత్రి బుధవారం ప్రారంభించారు. రూ.1.25 కోట్ల అంచనా వ్యయంతో రహదారి నిర్మాణం పూర్తి చేశారు. రహదారి నిర్మాణం వలన స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించడంతోపాటు, ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదం చేయనుందని మంత్రి తెలిపారు. గిరిశిఖర పంచాయతీగా ఉన్న కేరంగి పంచాయతీ గత ఐదు సంవత్సరాలుగా

నిర్లక్ష్యానికి గురైందని, అక్కడి ప్రజలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామ సర్పంచ్ మరియు స్థానిక నాయకులు గతంలో అందించిన వినతులను పరిగణనలోకి తీసుకుని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ రహదారి నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ రహదారి వలన ప్రజల జీవన నాణ్యత మెరుగుపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గిరిజన గ్రామాల అభివృద్ధి తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన విషయం అని మంత్రి స్పష్టం చేశారు. మారుమూల గ్రామాల్లో మెరుగైన రవాణా, విద్య, వైద్యసేవలను అందించేందుకు ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని తెలిపారు. త్వరలోనే మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి, ప్రజలకు మరింత సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేస్తుందని, ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని సంధ్యారాణి తెలిపారు. రహదారి నిర్మాణంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ జిల్లాగా పార్వతీపురం..

- వేయి ఎకరాల్లో పైనాపిల్ సాగు లక్ష్యం
- జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్..



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్ 2 :** జిల్లాలో సాధ్యమైనంత వరకు ఎరువుల వినియోగాన్ని తగ్గించి, ప్రకృతి వ్యవసాయ జిల్లా దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 4,800 ఎకరాల వరకు పైనాపిల్ సాగు చేసుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ, కేవలం 250 ఎకరాల విస్తీర్ణంలో సాగు జరగడం పట్ల కలెక్టర్ ఆరా తీశారు. ఈ ఏడాది కనీసం వేయి ఎకరాల్లో పైనాపిల్ సాగు జరగాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. ప్రాథమిక రంగాల వృద్ధిపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రకృతి వ్యవసాయం ఎక్కువగా జరుగుతుందని, కావున సేంద్రియ పంటల రైతులను ప్రోత్సహించాలని అన్నారు. నిమ్మగడ్డికి మంచి గిరాకీ ఉందని, అందుకు తగిన ప్రణాళికలు రూపొందించి రైతులను ప్రోత్సహించాలన్నారు. రెండు వేల ఎకరాల్లో నిమ్మగడ్డిని సాగు చేసేందుకు అవకాశం ఉందని, ప్రస్తుతం 833 ఎకరాల్లో సాగు జరుగుతుందని, దాన్ని మరింత పెంపుదల చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 2 వేల హెక్టర్లలో

ఆయిల్ పామ్ సాగు జరుగుతుందని, అది మరింత పెరగాలని, ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా జీడి, పసుపు, ఇతర అంతర్ పంటలపై వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రాథమిక రంగం ద్వారానే జిల్లాలో అధిక శాతం వృద్ధి సాధించేందుకు ఆస్కారం ఉందని, కావున సంబంధిత అధికారులందరూ ఆయా శాఖల ద్వారా సాధించగల వృద్ధిపై ప్రణాళికలు సిద్ధం చేసుకొని వచ్చే వారంలోగా నివేదికలను అందించాలన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా గొర్రెలు, పశువులు, కోళ్ల పెంపక యూనిట్లను ప్రోత్సహించి జీవనోపాధులు మరింత పెంచాలని అన్నారు. సెరికల్చర్ క్లస్టర్ లు ఏర్పాటుచేయాలని, దానికి మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. సెరికల్చర్ క్లస్టర్ లను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే అవకాశాలు పరిశీలించాలని, తద్వారా ప్రజల్లో ప్రాచుర్యం పొందగలరని చెప్పారు. ఫారం పాండ్స్ ఏర్పాటువలన వ్యవసాయ, మత్స్య సంపద సాగుకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, కావున రైతులు వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. ఇప్పటివరకు 9వేల ఫారం పాండ్స్ ప్రారంభించబడి కొన్ని పూర్తయ్యాయని, ఈ ఏడాది 50 వేల ఫారం పాండ్స్ లక్ష్యం కావాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. 90 గ్రామాల్లో 120 చెక్ డ్యాములు ప్రారంభించడం జరిగిందని, రానున్న రెండు మాసాల్లో అవి పూర్తికావాలని తెలిపారు. ఇకపై ప్రతి అధికారి ప్రతి మూడు మాసాలకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకొని, వాటిని పూర్తిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా వ్యవసాయ అనుబంధ శాఖలు ఎక్స్ పోజ్ టూర్ లను నిర్వహించడం, రైతులకు తగిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందని, ఆ దిశగా ఆలోచనలు చేయాలని కలెక్టర్ వివరించారు.
ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య, పట్టు, పశు సంవర్ధక శాఖల అధికారులు కె.రాబర్ట్ పాల్, బి శ్యామల, టి. సంతోష్ కుమార్, ఎ.వి.సాల్మన్ రాజు, డా.ఎస్.మన్మథ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు సుధారాణి, జిల్లా ప్రణాళిక అధికారి పి.వీర్రాజు, ఎల్డిఎం ఎన్.విజయ్ స్వరూప్, కేవికె శాస్త్రవేత్త డా. శ్రీనివాసరాజు, జిల్లా ఆగ్రి ట్రేడ్, మార్కెటింగ్ అధికారి ఎల్.అశోక్ కుమార్, డీసీఓ పి.శ్రీరామ మూర్తి, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త జిల్లాలకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి గుర్తించాలి..

**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్ -2,**2022 లో ఏపీ లో కొత్త జిల్లాల ఏర్పాటు చేసిన నేటికీ జిల్లాలను కేంద్రం స్థాయిలో గుర్తింపుకు సంబందించిన గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వలేదని వెంటనే గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి కొత్త జిల్లాలకు గుర్తింపు ఇస్తేనే కేంద్రం నుండి నిధులు వస్తాయని లేదంటే అప్పటివరకు పాత జిల్లాలకు వచ్చే నిదులే సర్దుబాటు చేయాల్సిన పరిస్థితి అని
గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ అన్నారు.గెజిట్ నోటిఫికేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు.కొత్త జిల్లాల అభివృద్ధి,ప్రభుత్వం భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం, కబ్జాలు జరగకుండా కాపాడాలనిరంజిత్ కుమార్ కోరారు.ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసారు.మన్యం జిల్లా ఏర్పాటు చేసి మూడేళ్లు అయినా ఎక్కడ అభివృద్ధి లేదని వివరించారు.

# మాసాంతర నేర సమీక్షా సమావేశం

- కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు సి.సి.టి.ఎన్. ఎస్.లో నిక్షిప్తం చేయాలి
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐ.జి పర్సనల్స్ ఎస్.హరికృష్ణ
- విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన పోలీసు
- అధికారులు,సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేసిన జిల్లా ఎస్పీ

**క్రైమ్ బ్యూరో ,పెన్ పవర్, విజయనగరం ఏప్రిల్ 2 :**విజయనగరం జిల్లాలో వివిధ పోలీసు స్టేషను ల్లో పని చేస్తున్న పోలీసు అధికారులతో ఏప్రిల్ 2న జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహిం చిన మాసాంతర నేర సమీక్షా సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐజీ పర్సనల్స్ ఎస్.హరికృష్ణ,
ఐపిఎస్., ముఖ్య అతిథిగా హాజరై, సిసిటిఎ న్ఎస్ ద్వారా దర్యాప్తులో ఉన్న గ్రేవ్ కేసులను సమీక్షించారు. జిల్లాకు విచ్చేసిన ఐజి హరికృష్ణ కు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత స్వాగతం పలకగా, పోలీసుల నుండి ఐజి గౌరవ వందనం స్వీకరించారు.ఐ జి ఎస్.హరికృష్ణ మాట్లాడుతూ వివిధ పోలీసు స్టేషనుల్లో నమోదవుతున్న కేసుల దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు సి.సి.టి. ఎన్.ఎస్. (క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగు నెట్వర్కు అండ్ సిస్టం)లో నిక్షిప్తం చేయాలన్నారు. భవిష్యత్తులో అన్ని రివ్యూ మీటింగులకు సంబంధించిన సమా చారాన్ని సి.సి.టి.ఎస్.ఎస్. ద్వారానే తీసుకొని,
సమీక్షిస్తున్నామన్నారు. కావున, ఎస్ఐలు, సిఐ లు, డిఎస్పీలు సి.సి.టి.ఎన్.ఎస్.పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలీసుశా ఖలో సి.సి.టి.ఎన్.ఎస్.కు మంచి ప్రాధాన్యత ఉందని, రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ప్రతీ రోజూ వివిధ జిల్లాల్లో నమోదవుతున్న కేసులు, ఆయా కేసుల దర్యాప్తులో సాధించిన పురోభి వృద్ధిని పర్యవేక్షిస్తున్నామన్నారు. అనంతరం, వివిధ పోలీసు స్టేషనుల్లో నమోదైన గ్రేవ్ కేసుల ను ఐజి హరికృష్ణ సి.సి.టి.ఎన్.ఎస్. ద్వారా సమీక్షించి,అధికారులకు దిశా నిర్దేశం చేసారు. సి.సి.టి.ఎన్.ఎస్. వినియోగించుటలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకొని వస్తే, వాటిని సమీక్షించి, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి, ఇబ్బందులను తొలగించేందుకు కృషి చేస్తానని ఐజి హరికృష్ణ తెలిపారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లా డుతూ – పోలీసు స్టేషను పరిధిలో ఏదైనా నేరం నమోదైనపుడు సంబంధిత అధికారులు సంఘ టనా స్థలంకు వీలైనంత తక్కువ సమయంలో చేరుకోవాలని, నేర స్థలంను క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీ చేసి, కేసులను ఛేధిం చేందుకు అవసరమైన సాంకేతిక ఆధారాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. స్టేష ను పరిధిలో ఉన్న ప్రముఖులు, దేవుళ్ళ విగ్రహా లపై నిఘా పెట్టాలని, విగ్రహాలపై ఆకతాయిలు
దాడులు చేయకుండా స్థానికులతో విగ్రహాల రక్ష ణ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. లేడీస్ హాస్టల్స్ లో భద్రత ఏర్పాట్లును సంబంధిత పోలీసు అధికారులు పర్యవేక్షించాలని, హాస్టల కు ప్రహరీ, సిసి కెమెరాలు, వాచ్మెన్ ఉండే విధం గా యాజమాన్యాలు చర్యలు చేపట్టే విధంగా చూడాలన్నారు. మిస్సింగు కేసుల్లో అలసత్వం వద్దని, ఫిర్యాదు అందిన వెంటనే కేసులు నమో దు చేసి, దర్యాప్తు చేపట్టాలన్నారు.పోలీసు స్టే షనుల్లో వుమెన్ హెల్ప్ డెస్క్ లు/రిసెప్షన్ అధి కారులు ఫిర్యాదు చేసేందుకు స్టేషన్కు వచ్చిన వారితో మర్యాదగా ప్రవర్తించాలని, ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వారు చెప్పిన విషయాలను
శ్రద్ధగా విని, వారికి అవసరమైతే ఫిర్యాదు వ్రా యుటలో సహాయ వడాలన్నారు. ఫింగర్ ప్రింట్స్ లైవ్ స్కానర్స్ ను సద్వినియోగం చేసుకోవాలని, అనుమానస్పద వ్యక్తుల వేలిముద్రలను తీసి, వారి నేర చరితను గుర్తించాలన్నారు. హిస్టరీషీ ట్లు కలిగిన వ్యక్తులు ప్రవర్తన, నడవడిక, నేర ప్రవృత్తిపై నిఘా పెట్టాలని, కౌన్సిలింగు ఇవ్వాల ని, వేరే ప్రాంతాల్లో నివసిస్తూ, కౌన్సిలింగుకు హా జరుకాని వ్యక్తుల హిస్టరీ షీట్లును ఆయా పోలీ సు స్టేషన్లుకు బదిలీ చేయాలన్నారు. హత్య, రేప్, గంజాయి, రోబరీ, దొంగతనాలు, పోక్సో కేసుల్లో నిందితులు, శిక్షలు పడిన వ్యక్తుల ప్రవర్తనపై నిఘా పెట్టేందుకు వెంటనే వారిపై హిస్టరీ షీట్లును ప్రారంభించాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.మహిళ లపై దాడులను నియంత్రించేందుకు ప్రారంభించి న శక్తి టీమ్స్ మరియు సంబంధిత పోలీసు అధి కారులు తమ పరిధిలోని స్కూల్స్ ఏక్టివ్ గా ఉం డే తరగతి విద్యార్థులతో శక్తి వారియర్స్, వారి లో చురుకుగా ఉన్న విద్యార్థినులతో లీడ్ వారి యర్స్ గ్రూపులను ఏర్పాటు చేసి, వారికి మహి ళలకు రక్షణగా నిలిచే చట్టాల పట్ల, పోలీసుల సహాయంను పొందేందుకు ఉపయోగపడే అత్య వసర ఫోను నంబర్లు పట్ల అవగాహన కల్పిం చాలన్నారు. దేవాలయాలు, మసీదులు,చర్చి లు మరియు ఇతర



మతాలకు చెందిన ప్రార్థన స్థలాల్లో తప్పనిసరిగా సిసి కెమెరాలను ఏర్పా టు చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టా లన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలం దించేందుకు ఈ-సాక్ష్య,ఈ-బీట్ యాప్లను రాష్ట్ర పోలీసుశాఖ అందుబాటులోకి తేనున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. 112 ఫోను కాల్స్ వచ్చే సమయంలో సంఘటన స్థలంకు పోలీసు స్టేష న్లుకు ఇప్పటికే అందించిన ట్యాబ్లను తమ వెంట తీసుకొని వెళ్ళాలన్నారు. గంజాయిని
యంత్రణలో భాగంగా వినియోగం, విక్రయం, అమ్మకాలు చేసే వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.వివిధ పోలీసు స్టేషన్లులో నమోదై, దర్యాప్తులో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసులు, పోక్సో కేసులు, ఎన్డీపిఎస్, మిస్సింగు,194 బి.ఎన్.ఎన్. కేసులు, మహిళలపై జరుగుతున్న దాడుల కేసులను, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను జిల్లా ఎస్పీ సమీక్షించి, దర్యాప్తు పెండింగులో ఉండుటకుగల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, దర్యాప్తు
పూర్తి చేయుటకు అధికారులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ దిశా నిర్దేశం చేసి, గ్రేవ్ కేసుల్లో 60 రోజుల్లోగా అభియోగ పత్రాలు దాఖలు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.వివిధ పోలీసు




విధులను సమర్ధవంతంగా నిర్వహించి, గంజాయి, చోరీలు నియంత్రించుటలోను, లోక్అదాలత్లో ఎక్కువ కేసులను డిస్పోజ్ చేయుటలోను, దర్యాప్తు కేసులను తగ్గించుటలోను, సిసిటిఎన్ఎస్ లో కేసుల వివరాలను సకాలంలో అప్లోడ్ చేయు టలో ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేకం గా అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రదానం చేసారు.
ఈ నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీని వాసరావు, బొబ్బిలి జి.భవ్యరెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్. రాఘవులు,డిటిసి డిఎస్పీ ఎం.వీర కుమార్, న్యాయ సలహాదారులు వై.పరశు రాం,
పలువురు సిఐలు, వివిధ పోలీసు స్టేషనుల్లో ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్.ఎల్.సి సోము వీర్రాజుని ఘనంగా సన్మానించిన బిజేపి శ్రేణులు





**గాజువాక పెన్ పవర్, ఏప్రిల్ 02:**విజయవాడ బిజేపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వంలో మరొకసారి ఎమ్.ఎల్.సి గా అసెంబ్లీ లో ప్రమాణ స్వీకారం చేసి,బాధ్యతలు చేపట్టిన బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ను గాజువాక బిజేపి నాయకులు డా.కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజేపిలో నాలుగు దశాబ్దాలుగా వివిద హోదాల్లో పనిచేసిన సీనియర్ నేత సోము వీర్రాజుకు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మరొకసారి కూటమి ప్రభుత్వంలో ఎమ్.ఎల్.సి గా అవకాశం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. బుధవారం ఉదయం 6 గంటలకు రాజమహేంద్రవరం నుండి 100 కార్లలో పార్టీ కార్యకర్తలు అనుచరులతో కలసి అమరావతి అసెంబ్లీకి చేరుకున్నారని తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం విజయవాడ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారని అన్నారు. విశాఖపట్నం గాజువాక నుండి వెల్లిన జిల్లా అధ్యక్షులు పరశురాం రాజు,కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు
గూటూరు శంకరరావు, కిలాని ముసలయ్య, పి నాగేశ్వరరావు, బొత్స దిలీప్ కుమార్, వంశీయాదవ్ ,రామునాయుడు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ నిర్మూలన ప్రతి ఒక్కరు బాధ్యత.



**హుకుంపేట పెన్ పవర్ ఏప్రిల్2** హుకుంపేట మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ దేశాల మేరకు ఎమ్. ఆర్. ఓ.
కే. జయప్రకాష్. ప్రతి వ్యాపార సంస్థలు వద్దకు వేళ్లి ఒక్కసారే ఉపయోగం చేసే ప్లాస్టిక్. ను పూర్తి స్థాయిలో. నిలుపుదల చేయాలని కోరారు. అలాగే నోటిష్ లు జారీ చేశారు. రెండు రోజుల తరువాత కూడా వ్యాపారుల వద్ద ప్లాస్టిక్ వుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. డిప్యూటీ తాసిల్దార్. సిహెచ్. కృష్ణారావు. రెవెన్యూ ఇన్స్పెక్టర్. సీతమ్మ. వీఆర్వో రత్నకుమారి. తదితరులు పాల్గొన్నారు.

## మఠం గన్నేరు పుట్టులో పశు ఆరోగ్య వైద్య శిబిరం.



**హుకుంపేట పెన్ పవర్ ఏప్రిల్.2** హుకుంపేట మండలం. మఠం పంచాయతీ. గన్నేరు పుట్టు గ్రామంలో. పశు ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో 48 పశువులకు. వైద్యం అందించడం జరిగింది. అలాగే వైద్య సిబ్బంది పాడి రైతులతో మాట్లాడుతూ. ప్రతి పశువుకు టీకాలు కచ్చితంగా వేయించాలని. తెలియ చెప్పారు. ఒకవేళ జబ్బుతో పశువులు చనిపోతే. అటువంటి మాసం తినకూడదని హెచ్చరించారు. అలాగే ఎండ తీవ్రత నుంచి పశువుల్ని ఏ విధంగా రక్షణ కల్పించాలో కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో. పశు వైద్య సిబ్బంది మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

## ఆదివాసి ప్రాంతంలో ఆదివాసులకు ఉద్యోగాలు ఉన్నట్టా.??? లేనట్టే.???

- మహిళా శిశు సంక్షేమ మిషన్ వాత్సల్య నోటిఫికేషన్ తక్షణమే రద్దు చేసి కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలి
- ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ప్రధానమైన డిమాండ్



**పాడేరు,పెన్ పవర్ ఏప్రిల్ 02** అల్లూరి జిల్లాలో మహిళ శిశు సంక్షేమ సాధికారత నోటిపికేషన్ లో ఆదివాసులకు ఉద్యోగాలు ఉన్నట్టా,లేనట్టే. విడుదల చేసిన నోటిఫికేషన్ చూస్తే అవుననే చెప్పవచ్చు అని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు.అనంతర ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ ఆదివాసీ అల్లూరి జిల్లాలో మహిళ,శిశు సంక్షేమ శాఖ విడుదల చేసిన నోటిపికేషన్ లో ఆదివాసులకు ఒక పోస్టు కూడా కేటాయించకపోవడం తీవ్ర అన్యాయమని గతంలో ఇప్పుడు తీసిన నోటిఫికేషన్లు చూస్తుంటే ఇకపై ఆదివాసి ప్రాంతంలో కూడా ఆదివాసులకు ఎటువంటి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేనట్టే కనిపిస్తుంది.ఈ నోటిఫికేషన్ తక్షణమే రద్దుచేసి కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని,ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.జిల్లా మహిళ,శిశు సంక్షేమ సాధికారత కార్యాలయం అల్లూరి జిల్లా మిషన్ వాత్సల్య నందు మంజూరైన పోస్టులకు గిరిజనేతరులతో భర్తీకి నోటిపికేషన్
జారీ చేశారని,ఆదివాసులకు ఒక పోస్ట్ కూడా. కేటాయించకుండా అల్లూరి జిల్లా అధికారులు,రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తున్నారని తక్షణమే నోటిపికేషన్ రద్దు చేసి కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని,లేనిపక్షంలో ఆందోళనలు చేయవలసి ఉంటుందని హెచ్చరించారు.

## బిజేపి మన్యం జిల్లా కార్యదర్శి గా బోటు అనీల్ నియామకం..



**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్ -02,**భారతీయ జనతా పార్టీ మన్యం జిల్లా కార్యవర్గం లో జిల్లా సెక్రెటరీగా కురుపాం గ్రామానికి చెందిన
బోటు అనిల్ కుమార్ ను జిల్లా అధ్యక్షులు ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు నియమించారు. ఈ సందర్భంగా బుధవారం కార్యదర్శి గా భాధ్యతలు చేపట్టిన బోటు అనిల్ కుమార్ మాట్లాడుతూ బిజెపి పార్టీ జిల్లా,మండల స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీ ఆశయాలకు సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటాను అని తెలిపారు. జిల్లా కార్యవర్గంలో సెక్రెటరీగా నియమించిన ద్వారపు రెడ్డి శ్రీనివాసరావుకి కృతజ్ఞతలు తెలిపారు.

## టిడిపి క్రియాశీలక సభ్యత్వ కార్డులను పంపిణీ



**గాజువాక , పెన్ పవర్, ఏప్రిల్ 02 :**రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షు6 గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశల మేరకు
గాజువాక నియోజకవర్గంలో ఉన్న 20 వార్డుల్లో సభ్యత్వ నమోదు చేసుకున్న కార్యకర్తలకు సుమారు 75,000 మందికి పంపిణీ చేసే ప్రక్రియను ప్రారంభించారు ఈ సందర్భంగా గాజువాక పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉన్న నాయకులకు కార్డులు అందజేశారు. ఈ దేశంలోనే 150 కోట్ల రూపాయలతో కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు
చొరవతో ఒక కోటి 20 లక్షల మంది కార్యకర్తల వంద రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. కార్పొరేటర్లు వార్డు ఇన్చార్జులు వార్డ్ అధ్యక్షుడు చర్వత్ తీసుకొని పోలింగ్ బూత్ ఇంచార్జ్ ద్వారా యుద్ధ ప్రాతి పథకాన్ని కార్డులు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్ఎస్ అధ్యక్షుడు సాకే రతన్కాంత్. 75 వ వార్డు టిడిపి అధ్యక్షులు నమ్మి అప్పారావు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సింగూర్ అనంత్. గాజువాక నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు బలగ బాలు నాయుడు. స్టీల్ టిఎన్టిసి ప్రధాన కార్యదర్శి సింహాద్రి తెలుగు యువత నాయకులు వియ్యపు నరేష్. తెలుగు మహిళలు లక్కోజు దేవి. నమ్మి పుష్ప. పోలవరపు జ్యోతి. కొరికిరి చంద్రరావు. కురం దాస్ కృష్ణ. పంపానశీను తదితరులు పాల్గొన్నారు.

## వర్తక సంఘం అధ్యక్షుడు తిప్పల చిన్న అప్పారావు వర్ధంతి ఘన నివాళి





**గాజువాక: పెన్ పవర్, ఏప్రిల్ 02:**64వ వార్డు పెదగంట్యాడ ఆటోనగర్ కలసిలుసంఘం కమ్యూనిటీ హాల్ వద్ద కలసీలు. తిప్పల నితీష్ రెడ్డి. ఆధ్వర్యంలో
తిప్పల చిన్న అప్పారావు 5వర్ధంతి సందర్భంగా బడుగు ,బలహీన వర్గాల మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు దీనికి ముఖ్య అతిథిగ గాజువాక మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి,,
తిప్పల గురుమూర్తి రెడ్డి. 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి పాల్గొన్నారు నాగరెడ్డి మాట్లాడుతూ తిప్పల చిన్నఅప్పారావు గాజువాక. పెదగంట్యాడ. వర్తక సంఘం అధ్యక్షుడిగా ఉండి చేసిన సేవలు మరువలేనివి అందరూ అని అన్నారు. గురుమూర్తి రెడ్డి మాట్లాడుతూ చిన్నఆప్పారావు వర్తక సంఘం అధ్యక్షుడుగా ఉండి ఎన్నో సేవలు చేశారు ప్రజలందరూ మరవలేనివని అన్నారు. తిప్పల వంశి రెడ్డి మాట్లాడుతూ. మా అన్నయ్య అయినా తిప్పల చిన్నఅప్పారావు గాజువాక కి. పెదగంట్యాడ కి. ప్రజలందరూ కు వర్తక సంఘం వారికి ఎన్నో సేవలుఅందించి. చెప్పిన మాట తప్పకుండా చేసి ప్రజలందరి కోసం ఎవర్ని అసలు కష్టపడి ప్రజలందరూకు ఎన్నో సేవలు చేసి స్వర్గస్తులు అయ్యారు. అతను చేసిన సేవలకు ఆ దేవుడు ఆశీస్సులు వాళ్ళ కుటుంబం సభ్యులందరి పైన మా అన్నయ్య చిన్న అప్పారావు. దీవెనలు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద రెడ్డి. గాజువాక వర్తకసంఘం గౌరవ అధ్యక్షుడు తిప్పల నితీష్ రెడ్డి. పెదగ%శీ%ట్యాడ ఆటోనగర్ కలసిల సంఘం పాల్గొన్నారు

## ఆదివాసీ ప్రాంతంలో ఆదివాసీ నిరుద్యోగులకు ఉపయోగం లేని శిశు సంక్షేమ శాఖ నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేయాలి



గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్

**పాడేరు,పెన్ పవర్ ఏప్రిల్ 02.**అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార మిషన్ వాత్సల్యలో భాగంగా మహిళ శిశు సంక్షేమ శాఖ కాంట్రాక్టు పద్ధతిలో పలు రకాలైన పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేశారు
అయితే ఈ నోటిఫికేషన్ లో ఆదివాసులకు ఏమాత్రం ఉపయోగం లేదని ఆదివాసీ నిరుద్యోగ యువత అంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అవుట్సోర్సింగ్ పద్ధతిలో తీసిన నోటిఫికేషన్లు కూడా ఆదివాసీ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగేలా నోటిఫికేషన్ ఇచ్చి మళ్లీ రద్దు చేశారు.ప్రస్తుతం చాలామంది చదువుకున్న ఆదివాసి నిరుద్యోగ యువత ఉద్యోగాలు ఇతర రాష్ట్రాలకు కంపెనీలలో పని చేస్తున్న తీరును చాలాసార్లు గతంలో కలెక్టర్ కి వివరించడం జరిగింది,అసలు మహిళ శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన కోర్సులు గాని,అర్హులు గాని, ఆదివాసి ప్రాంతంలో లేరు అన్నట్లుగా ప్రస్తుతం విడుదల చేసిన నోటిఫికేషన్లో ఒక్క పోస్ట్ లో కూడా ఆదివాసీ నిరుద్యోగులకు అవకాశం కల్పించకపోవడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.తక్షణమే ఈ నోటిఫికేషన్ రద్దుచేసి ఆదివాసి నిరుద్యోగ యువతకు న్యాయం జరిగేల మరో నోటిఫికేషను విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు.గతంలో అరకులోయలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదివాసి ప్రాంతంలో ఆదివాసులకు 100% ఉద్యోగాలు కల్పించే విధంగా మళ్లీ జీవో 3 నీ పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు,వెంటనే ఆ హామీ ని అమలు చేయాలి.రాష్ట్ర ప్రభుత్వం కృషిచేసి,ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా కోరారు.
ఈ సందర్భంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు బూడిద మాధవ రావు(సెక్రటరీ) కిరసాని కిషోర్ (రాష్ట్ర అధ్యక్షులు), మణుగూరు బాబుజి (పెదబయలు మండల అధ్యక్షులు), తదితరులు పాల్గొన్నారు.

## తడి చెత్త పొడి చెత్త సేకరణకై డస్ట్ బీన్లు పంపిణీ





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయితీ దొడ్డికొండ గ్రామంలో తడి చెత్త పొడి చెత్త సేకరణ కోసం గృహస్తులకు సర్పంచ్ కుందేరి రామకృష్ణ, కట్టుపల్లి సెగ్మెంట్ పేసా కార్యదర్శి మాదిరి చంటిబాబు చేతుల మీదుగా డస్ట్ బీన్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ చెత్త సేకరణ కొరకు డస్ట్ బీన్లు పంపిణీ చేయడం జరుగుతుందని,క్లాప్ మిత్రలు చెత్త సేకరణ కొరకు వచ్చినప్పుడు డస్ట్ బీన్లలో గల తడి చెత్తను పొడి చెత్తను అందించాలని తెలిపారు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారం లేకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శివ నాగలక్ష్మి,వెల్ఫేర్ అసిస్టెంట్ పాత్రుడు, వార్డు సభ్యులు గెమ్మెలి మోహన్,వైసీపీ నాయకులు వంతల చంటిబాబు, గ్రామస్తులు రాజు కుమార్,సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సచివాలయాలను ఆకస్మికంగా పరిశీలించిన ఎంపీడీవో



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఏప్రిల్ 2:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఎంపీడీవో ఉమామహేశ్వరరావు బుధవారం మండలంలో గల పలు సచివాలయాలను ఆకస్మికంగా సందర్శించారు. పెదవలస,దేవరపల్లి, లకవరపుపేట సచివాలయాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించాలని విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే సిబ్బందికి కేటాయించిన సర్వేలన్నీ పూర్తిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తో పాటు ఈవోపిఆర్డి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి ఇతర మత్తు పదార్థాలకు యువత బానిసలు కాకూడదు

జీకే వీధి సిఐ వి.వరప్రసాద్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 2:** యువకులు గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదని గూడెం కొత్తవీధి సిఐ వి.వరప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన గూడెం కొత్తవీధి మండలంలోని జీకే వీధి పంచాయతీలో గూడెం తీముల బంద గ్రామంలో యువకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ యువతతో మాట్లాడుతూ యువతలో మార్పు రావాలని, యువకులు గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదని తెలిపారు. మంచి నడవడికతో మెలగాలి అని, బెట్టింగ్స్ లాంటి వాటి జోలికి వెళ్లకుండా ఉండాలని సూచించారు. మంచి నడవడికతో మెలిగి ఇతరులకు మార్గ నిర్దేశం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వంతల అరుణ్ కుమార్, కృపా, తీముల బంధ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# లింగంపేట నూకాంబికా అమ్మవారిని దర్శించుకున్న స్పీకర్ దంపతులు



నర్సీపట్నం, పెన్ పవర్ ( ఏప్రెల్ 02) :లింగంపేటలో శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి కొత్త అమావాస్య జాతర సందర్భంగా 9 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సతీమణి పద్మావతితో కలిసి అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

ఆలయ కమిటీ చైర్పర్సన్ వరలక్ష్మి, గ్రామ మహిళలు వీరికి ఘనస్వాగతం పలికారు. పురోహితులు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో ఆహ్వానించారు. అయ్యన్నపాత్రుడు దంపతులు అమ్మవారికి పట్టుచీర, పసుపు, కుంకుమ సమర్పించి, పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం అయ్యన్న ఆలయ పరిసరంలోని దుకాణాలను సందర్శించి, వ్యాపారుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారి దగ్గర వస్తువులు కొని వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, పూర్వ సాంప్రదాయాలు తిరిగి వచ్చేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఇక నర్సీపట్నం నియోజకవర్గంలోని 101 పంచాయతీల్లో భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమిని నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ తరం పిల్లలకు హిందూ సంప్రదాయ పండుగల విశిష్టత తెలియడం లేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఈవో దివ్య జ్యోతి, గొలుగొండ మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి, చిటికెల తారక వేణుగోపాల్, చోద్యం సర్పంచ్ అదపురెడ్డి గోపాలకృష్ణ, మండలంలోని పలు గ్రామాల పార్టీ ప్రెసిడెంట్లు, నాయకులు పాల్గొన్నారు.

# రంపుల సమీపంలో జాతీయ రహదారిపై ట్యాంకర్ బోల్తా



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని రంపుల సమీపంలో జాతీయ రహదారిపై వాటర్ ట్యాంకర్ బోల్తా పడింది.516ఈ జాతీయ రహదారి పనులకు నీళ్లు సరఫరా చేస్తున్న ట్యాంకర్ ఘాట్ రోడ్ లో అదుపుతప్పి బోల్తా పడింది.ఈ ఘటనలో చోదకుడికి స్వల్ప గాయాలు కావడంతో స్థానికులు ఆస్పత్రికి తరలించారు.రోడ్డుపై ట్యాంకర్ బోల్తా పడటంతో ఈ మార్గంలో కొంత సేపు రాకపోకలు నిలిచిపోయాయి.

# పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆదేశాలతో విద్యుత్ సమస్యను పరిష్కారం





ఎన్ఏడి, పెన్ పవర్, ఏప్రిల్ 2 : జీవీఎంసీ 90వ వార్డు, నరసింహనగర్ మరియు లక్ష్మీనగర్, ఎఫ్ బ్లాక్ కొండవాలు ప్రాంతాలలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య లతో స్థానికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు దృష్టికి తీసుకు వెళ్ళగా, ఆయన వెంటనే స్పందించి, ఎలక్ట్రికల్ ఏడిఈ ఆదేశించారు. దీనిపై ఎలక్ట్రికల్ ఏడిఈ ఆధ్వర్యంలో సంబంధిత ప్రాంతాలతో విద్యుత్ సిబ్బందితో సందర్శించి, పరిశీలించారు. ఈ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని తెలియజేశారు.

# సునామీ,తుఫాన్లు, భూకంపాలు,అగ్ని ప్రమాదా లు





● ప్రకృతి విపత్తులపై అప్రమత్తం చేస్తూ బీచ్ రోడ్లో మాక్ డ్రిల్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, ఏప్రిల్ 02** :ప్రకృతి విపత్తులు, అనుకోని ప్రమాద ఘటన లను ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై అవగా హన కల్పిస్తూ.అప్రమత్తం చేస్తూ జిల్లా ప్రకృతి విపత్తుల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో బుధవా రం ఉదయం మహారాణిపేట పరిధిలోని స్థానిక జబర్ తోట వద్ద మాక్ డ్రిల్ నిర్వహించారు. సునామీ, తుఫాన్లు, భూకంపాలు,అగ్ని ప్రమాదా లు వంటి ప్రకృతి విపత్తుల సమయంలో ఎలా వ్యవహరించాలో, ఎలా జాగ్రత్తపడాలో డీపీఎం కళావతి సమక్షంలో ఎన్డీఆర్ఎఫ్,ఎస్టీఆర్ఎఫ్ సిబ్బంది అవగాహన ప్రజలకు కల్పించారు. ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్టీఆర్ఎఫ్, అగ్నిమాపక, పోలీసు, జీవీఎంసీ, రెవెన్యూ, వైద్యారోగ్య, ఆర్ %డ%బి, పరిశ్రమలు, సివిల్ సప్లైస్, పశుసం వర్ధక, ఈపీడీసీఎల్, గ్రామీణ నీటి సరఫరా, పొల్యూష న్ కంట్రోల్ బోర్డు, పబ్లిక్ హెల్త్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు.

# రైతుల కోసం 85 ఎకరాల్లో అన్ని హంగులతో లే అవుట్




● ఆర్నెల్లలో రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు
● మాదాపూర్, గచ్చిబౌలి స్థాయిలో ఆనందపురం అభివృద్ధి
● ఐటీ కోసం తర్లువాడలో200 ఎకరాలు ఎమ్మెల్యే గంటా

**భీమిలి, పెన్ పవర్, ఏప్రిల్ 2** :మండలంలోని గంగసాని అగ్రహారం వి.ఎం. ఆర్.డి. అభివృద్ధి చేస్తున్న లే అవుట్ లో ప్లాట్ల ను 6 నెలల్లో రైతులకు అందజేసి ఆదర్శంగా నిలవాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరా వు అధికారులకు సూచించారు. వి.ఎం.ఆర్. డి.ఎ. అభివృద్ధి చేయనున్న గంగసాని అగ్రహా రం లే అవుట్ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ 9 ఏళ్ల నుంచి పెండింగ్ లో ఉన్న రైతుల సమస్యకు రెండు రోజుల్లో పరిష్కారం చూపిం చామని తెలిపారు. 2016 లో వి.ఎం.ఆర్.డి.ఎ. సేకరించిన 245 ఎకరాల్లో మొదటి విడతగా రైతుల కోసం 85 ఎకరాల్లో అన్ని హంగులతో లే అవుట్ తయారవుతుందన్నారు. ఎన్నికల ప్రచారానికి రామవరం వచ్చినప్పుడు వి.ఎం. ఆర్.డి.ఎ. తీసుకున్న భూముల సమస్య, జాతీ య రహదారి నుంచి 80 అడుగుల రోడ్డు కావా లని అడిగారని, ఇక్కడి ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ ఈ రెండు హామీలను తీర్చడం ఆనందంగా ఉందని తెలిపారు.తర్లువాడలో 15 వేల మంది యువతకు ఉపాధి10 వేల నుంచి 15 వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఐటీ పరిశ్రమను తర్లువాడ సమీపం లోని 200 ఎకరాల్లో అభివృద్ధి చేయనున్నట్టు గంటా చెప్పారు. ఇప్పటికే భూ సేకరణ పనులు ప్రారంభమయ్యాయని ఆయన వెల్లడించారు. హైదరాబాద్ లోని మాదాపూర్, గచ్చిబౌలి మాదిరిగా విశాఖలో ఆనందపురం ప్రాంతం శరవేగంతో అభివృద్ధి చెందుతుందన్నారు. గత ఎన్నికల్లో 93 వేల మెజారిటీ ఇచ్చిన భీమిలి ప్రజల రుణాన్ని అభివృద్ధి చేసి తీర్చుకుంటానని పేర్కొన్నారు. 8 వేల జీతం కోసం ఈ ప్రాంత మహిళలు 25 నుంచి 30 కిలో మీటర్ల దూరం లోని పారిశ్రామిక ప్రాంతానికి వెళ్తున్నారని, పరిశ్రమలు ఇక్కడ అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత మహిళలకు మెరుగైన ఉపాధి అవకా శాలు పెరుగుతాయన్నారు. వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ విశ్వనాథన్ మాట్లాడుతూ భూమి లిచ్చిన రైతులకు నెల రోజుల్లో ఎల్.పి.ఓ.సి.లు ఇస్తామని, ఆ తర్వాత 20 రోజులకు ప్లాట్లు రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ప్రణవ్ గోపాల్, మాజీ ఎమ్మెల్యే కర్రి సీతా రామ్, బీజేపీ భీమిలి ఇంచార్జ్ రామానాయుడు, రామ వరం సర్పంచ్ ఎర్ర రాజు, కె.శ్రీకాంత్ వర్మ, ఘ ట్టమనేని సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొ న్నారు.



# ఆర్వి నగర్ గ్రామంలో ఘనంగా నూకాలమ్మ తల్లి జాతర





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం ఆర్ వి నగర్ గ్రామంలో స్థానిక నూకాంబిక యువత మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు ఘనంగా ఉత్సవాలను నిర్వహించారు. భక్తులకు పూజలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుండి అధిక శాతం భక్తులు వచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. శక్తి వేషాలతో వైభవంగా అమ్మవారి ఘటాల ఊరేగింపు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో బుధవారం జాతరను ముగించారు.

# రోడ్డు సదుపాయం కల్పించాలని అడుగుతున్న. బందగరువు గేదలపాడు. గ్రామ ప్రజలు.

● ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నా జనసేన మండల అధ్యక్షులు కోటేశ్వరరావు పడాల్.





**హుకుంపేట పెన్ పవర్ ఏప్రిల్ 2.** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం జర్రకొండ పంచాయతీ బండగరువు గ్రామం మారుమూల గిరిజన ప్రాంత ప్రజలు రోడ్డు సదుపాయం లేక తీవ్ర ఇబ్బదులకు గురూవుతున్నారు.

విషయం తెలుసుకున్న హుకుంపేట మండల జనసేన పార్టీ మండల అధ్యక్షులు కోటేశ్వరరావు పడాల్ ఈరోజు గ్రామానికి సందర్శించి ప్రజలకు ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

గ్రామస్తులు గేదలపాడు గ్రామానికి కిలోమీటర్ దూరంలో ఉన్న మా గ్రామానికి కనీసం రోడ్డు సదుపాయం లేక ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు కనీసం అస్పత్రికి వెళ్లాలన్నా, వృద్ధులు, వికలాంగులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, మధ్యలో ఉన్న వాగు వర్ష కాలంలో పూర్తిగా పొంగిపోయి నీటి ప్రవాహం ఎక్కువ ఉండడం వాళ్ళ కనీస అవసరాలకు బయటకు వెళ్ళడానికి కల్వర్ట్ కూడా లేకపోయి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని బాధను వ్యక్తపరిసారు. సమస్యను. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి. పరిష్కరించాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులకు వినతిపత్రం అందజేశారు.

జనసేన మండల.అధ్యక్షులు కోటేశ్వర్ పడాల్. ప్రభుత్వ దృష్టిలో. దృష్టిలో పెట్టి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు.

ఈ. కార్యక్రమంలో బంద గరువు, గేదలపాడు గ్రామస్థులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుదారులందరూ ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి

● తహసీల్దార్ టి. రామకృష్ణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 02:**మండలంలో రేషన్ కార్డుదారులందరూ ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని గూడెం కొత్తవీధి మండల తహశీల్దార్ టీ.రామకృష్ణ వెల్లడించారు.బుధవారం రింతాడలో తహశీల్దార్ కార్డుదారులకు దగ్గరుండి ఈ కేవైసీ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31 లోగా కార్డులో ఉన్న కుటుంబ సభ్యులందరూ ఈ కేవైసీ చేయించుకోవాలని లేకపోతే బియ్యం పంపిణీ నిలిచిపోయే అవకాశం ఉందని తెలియజేశారు.ఇక గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు ఇంటింటికి వెళ్లి ఈ కేవైసీ చేస్తున్నారన్నారు.రేషన్ షాపులు, మీసేవ, ఆధార్ కేంద్రాల్లోనూ ఈ కేవైసీనీ నమోదు చేయించుకోవచ్చుని స్పష్టం చేశారు.ముఖ్యంగా ఒకటవ తరగతి నుండి 5వ తరగతి లోపు పిల్లలకు ఈ కేవైసీ పెండింగ్ ఉందని వారికి ఆధార్ కేంద్రాల్లో అప్డేట్ చేస్తే సరిపోతుందని వివరించారు. ఎండియు,వీఆర్వో, సచివాలయం వద్ద ఈ కేవైసీ చేయించుకునేటప్పుడు ఈపాస్ యంత్రంలో ఆకుపచ్చ రంగు సూచిస్తే ఈ కేవైసీ అయినట్టు అని గులాబీ రంగులో చూపిస్తే ఈ కేవైసీ కానట్టుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సురకత్తి కృష్ణారావు,ఎండియు కంకిపాటి నారాయణ,రేషన్ డీలర్ ఖఘుపతి, రింతాడా ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్ పాల్గొన్నారు.

# హుకుంపేట సంత ఆశీలను వేలంపాటలో దక్కించుకున్న. కాసుల గోవిందు.



**హుకుంపేట పెన్ పవర్ ఏప్రిల్ 2.** సర్పంచ్ సమిడ. వెంకట పూర్ణిమ ఆధ్వర్యంలో జరిగిన హుకుంపేట వారపు సంత ఆశీలును. వేలంపాట లో నలుగురు పాటదారులు పాల్గొన్నగా .. వీరిలో అత్యధికంగా వేలంపాటలో. కాసులు గోవిందరావు 1,31,500 రూపాయలకు.పాడి ఆశీలు హక్కులు దక్కించుకోవడం జరిగింది అని 2025 సంవత్సరం ఏప్రిల్ నెల నుండి 2026 సంవత్సరం ఏప్రిల్ నెల లోపు ఈ వేలంపాట డబ్బులు ను 4 వాయిదా లో పంచాయతీ కి చెల్లించవలసిందిగా సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ తెలిపారు.. ఈ కార్యక్రమం లో, ఉప సర్పంచ్ గోవింద్, ఈవోఆర్డి పరమేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, మరియు వార్డు సభ్యులు, పీసా. సభ్యులు గోవింద్, గణేష్, వెంకట్, వీర్రాజు,గ్రామస్తులు పాలుగోన్నారు.

# ఆకతాయిల ఆట కట్టించేందుకు ప్రత్యేకంగా శక్తి టీమ్స్

- 6గురు సభ్యులతో 5 బృందాలగా 30 ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా





**అనకాపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 2 :** జిల్లాలో మహిళలపై జరుగుతున్న దాడులు, ఆకతాయిల వేధింపులను నియంత్రించేందుకు, మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'శక్తి' యాప్ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రత్యేకంగా శక్తి టీమ్స్ ను నియమించామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శక్తి టీమ్స్ నిర్వర్తించే విధులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్ధేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల పట్ల ఎటువంటి దాడులు, అఘాయిత్యాలు, వేధింపులు లేకుండా చేసేందుకుగాను ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 'శక్తి టీమ్స్ ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, ముఖ్య కూడళ్ళును (హాట్ స్పాట్స్ ను) మఫ్టీలో సందర్శించి, మహిళలను వేధించే ఆకతాయిలను గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు చేపడతరన్నారు. దీనిలో భాగంగా అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, పరవాడ మరియు నర్సీపట్నం పట్టణాలలో ఆరుగురు పోలీసు సిబ్బందితో ఐదు బృందాలగా మొత్తం 30 మందితో శక్తి టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కొక్క బృందానికి ఎస్సై నాయకత్వం వహిస్తారన్నారు. ఈ బృందాలు మఫ్టీలో విధులు నిర్వహిస్తారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఆపద సమయంలో శక్తి యాప్ కు వచ్చే ఎస్.ఓ.ఎస్.కాల్స్, డయల్ 112, 100 కాల్స్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు అప్రమత్తమై సకాలంలో సంఘటనా స్ధలంకు చేరుకొని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శక్తి టీమ్స్ ను ఆదేశించారు. మహిళలకు రక్షణగా ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి మొబైల్ యాప్ పట్ల ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించి, వారి మొబైల్స్ లో యాప్ నిక్షిప్తం చేయడం, రిజిస్ట్రేషను చేయాలన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ ఏవిధంగా పని చేస్తుందన్న విషయాన్ని విద్యార్థిని లకు, మహిళలకు వివరించాలన్నారు. ఈ బృందాల పని తీరును జిల్లాలో అదనపు ఎస్పీ శ్రీ ఎం.దేవ ప్రసాద్ పర్యవేక్షిస్తారని, మహిళా పి.ఎస్ డీఎస్పీ ఇ.శ్రీనివాసులు నోడల్ అధికారిగా ఉంటారన్నారు. అంతేకాకుండా, శక్తి టీమ్స్ ను రాష్ట్ర డిజిపి కార్యాలయం కూడా పర్యవేక్షిస్తుందని, వారి ఆదేశాల మేరకు పని చేయాల్సి ఉంటుందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శక్తి టీమ్స్ కు దిశా నిర్ధేశం చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, మహిళా పి.ఎస్ డీఎస్పీ ఇ.శ్రీనివాసులు, సి.ఐ చంద్రశేఖర్, ఎస్సై మనోజ్ కుమార్ మరియు శక్తి టీమ్స్ సభ్యులు పాల్గొన్నారు.

# కంపరపాలెంకాలనీలో వీధి రోడ్డు, డ్రైనేజీలకు భూమి పూజ





**గోపాలపట్నం, పెన్ పవర్, ఏప్రిల్ 2 :** జీవీఎంసీ 92వ వార్డు, కంపరపాలెంకాలనీ, శ్రీనగర్ వీధిలో రోడ్డు, కాలువలకు రూ.12.5 లక్షల వ్యయంతో కూడిన పనులకు భూమి పూజ కార్యక్రమంలో విశాఖ తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నందవరపు సోములు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులు గణబాబు ఆదేశాల మేరకు ఎన్నికల సమయంలో ప్రతి వీధిలోను పర్యటించి స్థానిక సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా నేడు ఆ సమస్యలు పరిష్కరించుటకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేశారు. ఒక్కొక్కటిగా ప్రతి కాలనీలో సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ వెంకటలక్ష్మి, వార్డు ఇన్చార్జి దాడి రమేష్, వార్డ్ అధ్యక్ష కార్యదర్శులు మూర్తి పట్నాయక్, కంపర ఆనంద్, కంచిపాటి నాగమణి, ఇల్లపు తాతబాబు, చింతాడ పద్మ, లత, బుదిరెడ్ల అప్పలరాజు, అండి బోయిన శ్రీనివాస్, గొల్లవిల్లి వెంకట్రావు బోర్లే రాము, రాపర్తి సుందరమ్మ, వర్క్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ స్థానిక డ్వాక్రా గ్రూపు నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామివారికి ముత్యాలు, తలంబ్రాలు సమర్పించిన విజయలక్ష్మి డైమండ్స్





**సింహాచలం, పెన్ పవర్, ఏప్రిల్ 2 :** శ్రీ వరహాలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం దక్షిణ భారతదేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న నృసింహస్వామి ఆలయంలో ఈనెల 8వ తేదీన స్వామివారి వార్షిక కళ్యాణము అత్యంత వైభవముగా జరిగింది. స్వామివారి వార్షిక కళ్యాణమునకు ముత్యాల తలంబ్రాలు విజయలక్ష్మి డైమండ్స్ వి.శివశంకర్ రాజు మరియు కుటుంబ సభ్యులు నవరత్న జ్యువెల్ స్టోర్, షాప్ నెం. ఎఫ్ ఎఫ్-5, 1వ అంతస్తు, ఎదురుగా. టి ఎస్ ఆర్ కాంప్లెక్స్, ద్వారకానగర్, విశాఖపట్నంవారు బుధవారం స్వామి వారి బేడా మండపము ముత్యాల తలంబ్రాలతో ప్రదక్షిణ చేసి నాలుగు కేజీల 100 గ్రాములు మంచి ముత్యాలను స్వామివారికి కానుకగా ఆలయ పర్యవేక్షణ అధికారి జివివిఎస్ కే ప్రసాద్ చేతుల మీదుగా సమర్పించారు. వీరికి స్వామివారి దర్శనము, అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనమిచ్చి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. వీరికి ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.సుబ్బారావు అభినందనలు తెలియజేశారు.

# 1/70 భూ బదలాయింపు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

- చట్ట వ్యతిరేకంగా అక్రమ నిర్మాణం చేపడుతున్న ఆదివాసేతరులపై చర్యలు తీసుకోవాలి
- ఉప సర్పంచ్ సోమేష్ కుమార్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పంచాయతీ లో 1/70 భూ బదలాయింపు చట్టాన్ని ఉల్లంఘిస్తూ,చట్టవిరుద్ధంగా అక్రమ నిర్మాణం చేపడుతున్న ఆదివాసేతరులు ఇష్టరాజ్యాంగా నూతనంగా శాశ్వత భవనాలు/ఇంటి నిర్మాణాలు చేపడుతున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని రింతాడా పంచాయతీ ఉప సర్పంచ్ సోమేష్ కుమార్ పేర్కొన్నారు.రింతాడ గ్రామ సచివాలయ కార్యలయంలో బుధవారంపంచాయితీ కార్యదర్శి అరుణ్ కుమార్,పంచాయితీ రెవిన్యూ అధికారి(వీఆర్వో) కృష్ణారావు ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రంను రింతాడ ఉప సర్పంచ్ సోమేష్ కుమార్ అందజేశారు.అందుకు సానుకూలంగా స్పందించిన పంచాయితీ కార్యదర్శి,వీఆర్వో పంచాయతీ పరిధిలో గిరిజనేతరులు చట్టవిరుద్ధంగా ఎటువంటి నిర్మాణాలు చేపట్టిన చర్యలు తీసుకుంటామని,1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# రోడ్డు ప్రమాద, హిట్ %డ% రన్ బాధితులకు పరిహారం

**సహాయక కేంద్రం ద్వారా ఇద్దరూ బాధితులకు 50,000 చొప్పున రు.1,00,000/-లు పరిహారం అందజేత.**



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 2 :** విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా బాధితుల కు పరిహారం అందేవరకు కావలిసిన సహాయం అందజేయడం జరుగుతున్నది. ఈ సహాయ కేంద్రం తీసుకున్న చర్యలు ఫలితంగా ఇటీవల హిట్ %డ% రన్ ప్రమాదాల్లో తీవ్ర గాయాలు పాలు అయినా,మొండెం రామక్రిష్ణ సన్నాఫ్.చిన్నయ్య, జన సన్యాసప్పాడు సన్నాఫ్ రమణ అను విశా ఖపట్నం వారికి ఒక్కొక్కరికి రూ.50,000/- చొ ప్పున జరిగినది వారి యొక్క బ్యాంకు ఖాతాల్లో కి జమ చేయడం జరిగింది. ఇప్పటివరకు జి ఐ కౌన్సిల్ ద్వారా 32 మందికి 26 లక్షల 50 వేల రూపాయలు కంపెన్జేషన్ విశాఖపట్నం సిటీకి వారికి ఇవ్వడం జరిగినది. మరియు హిట్ అండ్ రన్ కేసుల్లో ఎవరికైనా సహాయం కొరకు రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం నందు గాని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 7995095793 కి గాని సంప్రదించగలరు

# సంతలో ప్లాస్టిక్ కవర్ నిషేధంపై అవగాహన



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 02 :-** చింతపల్లి గ్రామపంచాయతీలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమంనిర్వహించబడింది. ఈరోజు బుధవారం సంతకావడంతో అన్ని షాపులకు నోటీసులు పంపిణీ చేయడంతో పాటు, ప్లాస్టిక్ నిషేధం పాటించని వారికి 500 నుండి 5000 రూపాయల వరకు జరిమానా విధిస్తామని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి దురియా పుష్పలత, ఎంపీడీవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి వి. శ్రీధర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ, పర్యావరణాన్ని రక్షించేందుకు ఒక్కొక్కరు తమ వంతు బాధ్యతగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను ఉపయోగించకుండా సహకరించాలని ప్రజలను కోరారు. షాపు యజమానులు, వ్యాపారస్తులు ప్లాస్టిక్ కవర్లు, ప్లేట్లు, గ్లాసులు వంటి ఉత్పత్తులను విక్రయించకూడదని హెచ్చరించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే నష్టాన్ని తెలియజేస్తూ, దీని స్థానంలో పునర్వినియోగ పదార్థాలను ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ అధికారులు గ్రామ ప్రజల సహకారంతో ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేస్తామని తెలిపారు.




# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, ఏప్రిల్ 2 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి, పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# నేత్రపర్వంగా శ్రీ స్వామివారి గరుడ సేవ





**సింహాచలం, పెన్ పవర్, ఏప్రిల్ 2 :** నమో నారసింహ దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహలక్ష్మీనృసిఒహస్వామివారి దేవస్థానంలో స్వామివారి గరుడసేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# రూ.3.62 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

**భిమిలి, పెన్ పవర్, ఏప్రిల్ 2 :** జీవీఎంసీ పరిధిలోని 3, 4 వార్డుల్లో రూ. 3.62 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం శంకుస్థా పన చేశారు. రూ. 1.91 కోట్ల వ్యయంతో దొరతో ట నుంచి కె.జి.బి.వి. స్కూల్ వరకు నిర్మించను న్న బీటీ రోడ్డుకు శ్రీకారం చుట్టారు. అలాగే బాలా జీ హేచరీ నుంచి కె.నగరంపాలెం పరదేశమ్మ ఆలయం వరకు రూ.18.35 లక్షలతో రోడ్డు ని ర్మించనున్నారు. కె.నగరంపాలెం పాత పంచా యతీ ఆఫీస్, పెద్ద ఉప్పాడ గ్రామం, టాస్ పార్క్ కాలనీ తదితర ప్రాంతాల్లో రూ. కోటితో రోడ్లు, డ్రెయిన్లు ప్రతిపాదించారు. గొల్లల తిమ్మాపురం లో రూ.49 లక్షలతో కళ్యాణమండపం నిర్మించ నున్నామని ఎమ్మెల్యే వివరించారు,ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కట్టుబడి ఉందన్నారు.

ఈ కార్యక్ర మంలో వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, జోనల్ కమిషనర్ ప్రేమ ప్రసన్న వాణి, కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, గంటా అప్పలకొండ, కూటమి నాయకులు కె.రామానాయుడు, గంటా నూకరాజు,పాసి త్రి నాథ్, గరికిన కింగ్, నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.భీమిలి కె.జి.బి.వి. స్కూల్ సమీపం లోని కొండ పైన నిర్మాణంలో ఆగిపోయిన కళ్యా ణ మండపాలను ఎమ్మెల్యే గంటా పరిశీలించా రు.గెయిల్ సంస్థ అందించిన రూ.3 కోట్ల సి.ఎస్. ఆర్. %శ్రీ%నిధులతో రెండు మండపాలనిర్మాణా నికి ప్రతిపాదించారు. అయితే ఈ పనులు మధ్యలో ఆగిపోవడంతో మండపాలను సందర్శించారు.

## శ్రీరాముని సేవలో శ్రీరాముల దేవుడు చారిటబుల్ ట్రస్ట్

- శ్రీరామనవమి అన్నప్రసాదానికి నాలుగు బియ్యం బస్తాలు
- కావలసినవారు సంప్రదించండి కాదనకుండా ఇస్తాం:ట్రస్ట్ అధినేత కాకి గంగరాజు



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 2:** తూర్పు నియోజకవర్గం తొమ్మిది నుంచి 13 వార్డులో పరిధిలో శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించే వారికి వి జ్యూయలరీ మార్ట్ సహకారంతో,శ్రీరాముల దేముడు చారిటబుల్ ట్రస్ట్ తరఫున నాలుగు బియ్యం బస్తాలు అన్నప్రసాదం కొరకు ఉచితంగా ఇవ్వనున్నామని ట్రస్ట్ అధినేత కాకి గంగరాజు (క్యాటరింగ్ రాజు) ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించేవారు అన్నప్రసాద వితరణ కోసం తమను సంప్రదించాలని తెలిపారు. సీతారాముల కళ్యాణం నిర్వహించేవారు తమ ఉత్సవాలకు సంబంధించిన కరపత్రం లేదా ఆహ్వాన పత్రం చూపిస్తే చాలని,రైస్ బ్యాగ్లు అందిస్తామని చెప్పారు. తమ ట్రస్ట్ తరఫున అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఉంటుందని ఇటీవల రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు పండ్లు అందించామని ఆయన తెలిపారు. తూర్పు నియోజకవర్గం లోతొమ్మిది, పది,పదకొండు,పన్నెండు, పదమూడు వార్డుల పరిధిలో తామే రైస్ బ్యాగ్ లను రామాలయం లేదా సీతా రాముల కళ్యాణం నిర్వహించే వేదిక వద్దకు తీసుకువచ్చి అందిస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 95505 78107 లో సంప్రదించాలని కోరారు.


## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి దేవాల యం వార్షికోత్సవ మహోత్సవాలు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, ఏప్రిల్ 2 :** జీవీఎంసీ 87 వార్డ పరిధిలో గల కణితి ఆర్ హెచ్ కాలనీ యాదవ వీధిలో శ్రీకృష్ణ యాదవ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం 18వ వార్షికోత్సవ మహో త్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్ర మానికి మాజీ పెందుర్తి శాసనసభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు అనంతరం తీర్థ ప్రసాదరావు స్వీకరిం చారు కమిటీ వారి ఆధ్వర్యంలో గణపతి పూజ అగ్ని ప్రతిష్టాపన విశేష పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వార్డు అభి వృద్ధి కమిటీ చైర్మన్ ఎస్ఎస్ విజయరామ రా జు, ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు,బోండా గోవిందరాజులు, ప్రగ డ శంకర్రావు, సాగి సీతారామరాజు,బడగల రా ము, పాలిశెట్టి సూరప్పారావు,మల్ల సూరిబాబు ప్రగడ రాము, ఆది కమిటీ సభ్యులు ఇసరపు అప్పలరాజు, చప్పు కృష్ణ, బొట్ట రవి,ఈనాని అ ప్పలకొండ చట్టి రాము తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు పంపిణీ

ఆపదలో కార్యకర్తకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి: శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 2:** ప్రతి కార్యకర్తకు ఆపదలో అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని,అత్యధికంగా తూర్పు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని బుధవారం టిడిపి పార్టీ కార్యాలయంలో13వ వార్డు పైనాపిల్ కాలనీకి చెందిన శివ. అనే కార్యకర్త ప్రమాదవాస్తు హాస్పిటల్లో చేరి చికిత్స పొంది కోలుకొన్నారు.హాస్పిటల్ ఖర్చులకు గాను ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 20 వేల రూపాయల చెక్కును శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు. అతనికి అందజేశారు. కార్యక్రమంలో 13వ వార్డు అధ్యక్షులు పోత్రకొండ ధర్మారావు.తదితరులు పాల్గొన్నారు

## వారం సంత ట్రాఫిక్ సమస్యపై పోలీసులు కఠిన చర్యలు







**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 2 :-** మండల కేంద్రంలో బుధవారం జరిగే వారపు సంత సందర్భంగా ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. చింతపల్లి ఎస్ఐ వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బందితో కలిసి సంతబయలు వద్ద పంచాయతీ మార్కెట్ షెడ్లలో కాకుండా, రహదారికి ఇరువైపులా వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణదారులను పంచాయతీ దుకాణ సముదాయంలో వ్యాపారం చేసుకోవాలని సూచించారు. సంత సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు, వ్యాపారస్తులు పోలీసులకు సహకరించాలని కోరుతూ, రోడ్లపై అక్రమంగా వ్యాపారం చేస్తూ ట్రాఫిక్ ఆటంకం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మధ్యాహ్నం 12 గంటల వరకు స్పెషల్ పార్టీ పోలీస్ తో విధులు నిర్వహించారు సంతలో కొన్ని ప్రదేశాల్లో పోలీసులు భోజన విరామం వెళ్లడంతో షాపులు మళ్లీ యధావిధిగా వేసి వ్యాపారం చేసుకున్నారు జ

## మహిళల రక్షణ పట్ల మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం



- ప్రేమోన్మాది దాడిలో మహిళ మృతి దురదృ ష్టకరం
- గత వైసిపి ఐదేళ్ల పాలనలో మహిళలపై అఘా యిత్యాలు, దాడులు దౌర్జన్యాలు,నిత్యకృత్యంలి
- లేని దిశ చట్టం పేరుతో మహిళలను మోసం చేసింది మీరు కాదా జగన్
- మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 2 :**

విశాఖలో ప్రేమోన్మాది దాడిలో మహిళ మృతి, యువతి గాయపడిన ఘటన దురదృష్టకరమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఈ మేరకు బుధవారం నాడు విడుదల చేసిన పత్రికా ప్రకట నలో ఆయన మాట్లాడుతూ.ఘటన జరిగిన 3 గంటల్లోనే నిందితులను అరెస్టు చేశాం.మహిళ ల రక్షణ పట్ల మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి కి ఇదే నిదర్శనం. ఘటన జరిగిన వెంటనేవిశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రిగా నేను, హెూంమంత్రి సీ.పీ. తో మాట్లాడి చర్యలకు ఆదేశించాం.ఈ ఘటన ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వ యంగా పర్యవేక్షిస్తున్నారు. దాడిలో గాయపడి న యువతికి కార్పొరేట్ హాస్పటల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నాం.వైసిపి పాలనలో మహి ళలపై దాడులు దౌర్జన్యాలు, అఘాయిత్యాలు నిత్య కృత్యం. గత ఐదేళ్లలో మహిళలపై దాడు లు, దౌర్జన్యాలు జరగని రోజు ఏదైనా ఉందా ? లేని దిశ చట్టంతో మహిళలను మోసం చేసింది మీరు కాదా జగన్, జగన్ కి చేతనైతే ప్రభుత్వా నికి సలహాలు ఇవ్వాలి తప్ప విమర్శలు చేయ డం సరికాదని, మహిళల రక్షణ, భద్రత విష యంలో కూటమి ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వా మి స్పష్టం చేశారు.

## పరిశ్రమల ఏర్పాటుతో నియోజకవర్గంలో యువతకు ఉద్యోగావకాశాలు





కలవచర్ల ఇండస్ట్రియల్ పార్కును సందర్శించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

**రాజానగరం, పెన్ పవర్, ఏప్రియల్ 02 :** ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రుల ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు.సోమవారం మండలంలోని కలవచర్ల గ్రామం వద్ద ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఏర్పాటు అవుతున్న ఇండస్ట్రియల్ పార్కును ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సందర్శించారు .ఇండస్ట్రియల్ పార్కు నందు జరుగుతున్న నిర్మాణపు పనులు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.

పరిశ్రమల ఏర్పాటు ద్వారా నియోజకవర్గంలో ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉపాధి అవకాశాలు సృష్టించబడతాయని,ఏపీఐఐసీ ద్వారా రాజానగరంలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని అన్నారు. కలవచర్లలో పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధికి ఏపీఐఐసీ ద్వారా వేగంగా పనులు జరుగుతున్నాయని ,రోడ్లు,నీరు, డ్రైనేజీ, విద్యుత్ వంటి సౌకర్యాలు పూర్తిస్థాయిలో ఏర్పాటుచేసి

మే నెలాఖరుకు పారిశ్రామిక ప్రాంతంలో మౌలిక వసతులు కల్పనకు పూర్తిస్థాయిలో చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.360 బ్లాకులుగా ఇండస్ట్రియల్ పార్కును విభజించి

సింగల్ విండో విధానంలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కేటాయించడం జరుగుతుందన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతకు స్థానికంగా ఉండి, స్వంత గ్రామాల్లోనే ఉద్యోగాలు చేసుకొనే విధంగా కలవచర్లలో ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తున్నామన్నారు.

త్వరలో రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలంలో 25 ఎకరాలలో సాఫ్ట్వేర్ పార్కు (ఎస్టీపీఐ) ను కూడా ఏర్పాటు చేయుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలిపారు .ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, ఐపీవో లు, ఆర్ %డ% బి డీఈ, ఏఈ , ఆర్ డబ్ల్యుఎస్ డీఈ, ఏఈ, ఎలక్ట్రిసిటీ డీఈ, ఎలక్ట్రిసిటీ ఏఈ లు, ఇతర సంబంధిత అధికారులు, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు లబ్ధిదారులు విధిగా ఈకేవైసీ తప్పనిసరి

తహసీల్దార్ రవికుమార్.



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 2**

మండలంలో రేషన్ కార్డు లబ్ధిదారులందరూ విధిగా ఈకేవైసీ చేయించుకోవాలని స్థానిక తహసీల్దార్ బి. రవి కుమార్ అన్నారు. బుధవారం రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వో, రెవెన్యూ ఉద్యోగులతో తహసీ ల్దార్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో 65,410మంది రేషన్ లబ్ధిదారులు ఉన్నారన్నారు. ఇప్పటి వరకు 58,400 మంది ఈకేవైసీ చేయించుకు న్నారన్నారు. ఇప్పటికి 7,011మంది ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. ఈకేవైసీ చేయించుకోవాల్సిన లబ్ధి దారుల జాబితా వీఆర్వో, రేషన్ డీలర్లు, సేల్స్ మాన్ ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈనెల 30తేదీలోగా లబ్ధిదారులు రేషన్ డీలర్ల వద్దకు వచ్చి ఈపోస్ మిషన్ ద్వారా ఈకేవైసీ చేయించు కోవాలన్నారు. ఈకేవైసీ చేయించుకున్న లబ్ధిదారులకు మాత్రమే మే రేషన్ పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. అలాగే గిరిజన రైతులందరూ రైతు నమోదు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. వ్యవసాయ సహాయ కులు, వీఆర్వోల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ రాయితీలు, పథకాలు అందుతాయన్నారు. ప్రధానంగా వారసత్వ భూములను హక్కుదారులు మ్యూటేషన్ చేయించుకోవాల న్నారు. మ్యూటేషన్ చేయించుకోకపోవడం వల్ల ప్రభుత్వ పథకాలు: హక్కుదారులు పొందలేకపోతున్నారు అలాగే రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన 1,100 భూసమస్యల పిర్యాదులు, వినతులు పూర్తి స్థాయిలోపరిష్కరించామన్నారు.గిరిజనరైతులుమ్యూటేషన్, భూ సమస్యలపై రెవెన్యూ కార్యాలయంలో ఆర్జీలు పెట్టుకోవచ్చునన్నారు. ఈకార్యక్రమంలో ఉప తహసీల్దార్ చంద్రశేఖరరావు, ఆర్. ఐ .కృష్ణ మూర్తి పాల్గొన్నారు.

## వసతి గృహ కాంపౌండ్ వాల్ ను ప్రారంభోత్సవం చేసిన కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గారు..



**కురుపాం / గరుగుబిల్లి ,పెన్ పవర్, ఏప్రిల్ - 2,**

మండల కేంద్రంలో ఉన్న వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహం కాంపౌండ్ వాల్ ను బుధవారం నాడు ప్రభుత్వ విప్ , కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గారి చేతుల మీద గా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్య, వైద్య, మౌళిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి మండల పార్టీ అధ్యక్షులు, మండల స్థాయి నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాయిదా పడ్డ వేలం పాట

**కుక్కునూరు,పెన్ పవర్, ఏప్రిల్ 2** :మండలంలోని పెదరావిగూడెం పంచాయతీలో గల వెంకటాపురం గ్రామ శివారులో ఉన్న ఆర్ సి నెం.147లో గల య.18 కుంటల మామిడి తోటకు వేలంపాట నిర్వహించుటకు అధికారులు పత్రికా ప్రకటన ద్వారా తెలిపిన విషయం విధితమే.ఇదిలా ఉండగా బుధవారం పెదరావిగూడెం లోజరిగిన సభలో వేలం పాట వాయిదా పడింది.గ్రామస్తుల నుంచి, తోట యజమానులు నుంచి వ్యతిరేకత రావటంతో పాటు,భూమి వరకే పరిహారం ఇచ్చారని,అట్టి భూమిలో ఉన్న చెట్లకు పరిహారం ఇవ్వకుండా మమ్మల్ని కాదని పాట పెట్టటాన్ని నిలుపుదల చేయాలని దరఖాస్తు ఇచ్చారు.

**గ్రామ సభ తీర్మానం జరగలేదు.**

పీసా 1996 ప్రకారం గ్రామ తీర్మానం జరగలేదని పీసా నియమాలను పాటించలేదని ఇట్టి వేలంపాటను నిలుపుదల చేయాలని గ్రామ సభ తీర్మానం ద్వారా సర్పంచ్ ధ్రువీకరించారు.

**పరిహారం ఇచ్చిన భూముల్లో పంటలు లేవా?**

మండలం మొత్తం పోలవరం పరిహారం ఇచ్చిన భూములను రైతులే సాగుచేసు కుంటున్నారని,మా పంచాయతీ లో కూడా రైతులే సాగుచేసుకోవాలని,అన్నీ చోట్ల లేని వేలం పాట మాయొక్క పంచాయతీ లో ఎందుకు పెట్టాలని గ్రామస్తులు ప్రశ్నించారు.పరిహారం ఇచ్చిన భూముల్లో కూడా పంటలు ఉన్నాయని,వాటిని కాదని ఒక్క గిరిజన భూముల్లో ఉన్న పంటలకే వేలం పాట పెట్టడం సమంజసం కాదని ఆదివాసీ నాయకులు అన్నారు.పరిహారం ఇచ్చిన భూముల్లో ఉన్న పంటను కానీ,భూమిని కానీ పంచాయతీ ల వారిగా పాట పెడితే పంచాయితీ లకు ఆదాయం రావటంతో పాటు,పంచాయతీలు అభివృద్ధి చెందటంతో పాటు ప్రభుత్వానికి కూడా ఆదాయ మార్గం వచ్చే విధంగా ఉన్నా కానీ,వాటిని పరిగణనలోకి తీసుకోకుండా గిరిజనుల భూముల్లో



ఉన్న పంటను వేలం పెట్టటాన్ని గిరిజనులు,గ్రామస్తులు,ఆదివాసీ సంఘాలు పూర్తిగా వ్యతిరేకించాయి.

**తదుపరి పాట మరలా పెడతాం**

ఐటీడీఏ పీఓ ఆదేశాల ప్రకారం వెంకటాపురంలో ఉన్న మామిడి తోట ఫల సాయాన్ని వేలం పాట నిర్వహించుటకు సన్నద్ధులమై ఉన్నాము.కానీ,ఇక్కడ కొన్ని అభ్యంతరాలు తెలపటం వలన వేలం పాటను వాయిదా వేస్తున్నాం.ఈ విషయాన్నీ వెంటనే పై అధికారి దృష్టిలో పెట్టి తదుపరి వేలంపాట ఎప్పుడు అనేది మరలా తెలియజేస్తాం అప్పటి వరకు వెంకటాపురంలో ఉన్న మామిడి తోట గవర్నమెంట్ వారి ఆధీనంలో ఉంటుంది.

నవీన మణిమాల

ఉద్యానవన శాఖ అధికారి,జీలుగుమిల్లి.

## సోము ప్రమాణస్వీకారానికి తరలి వెళ్ళిన బిజెపి శ్రేణులు.



**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 2:**సోము వీర్రాజు ప్రమాణ స్వీకారం కు మండపేట నుండి బిజెపి శ్రేణులు తరలి వెళ్ళారు.అమరావతి వెలగపూడి సచివాలయం లో అసెంబ్లీ హాల్లో బిజెపి జాతీయ కార్యవర్గ సబ్యులు,2 వసారి శాసనమండలి సభ్యులు గా ప్రమాణస్వీకారం చేస్తున్న ఎమ్మెల్సీ సోము వీర్రాజు ప్రమాణ స్వీకారానికి మండపేట నుండి జిల్లా ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ, రాష్ట్ర కిసాన్ సెల్ కార్యవర్గ సభ్యులు వల్లభనేని రవీంద్ర బాబు,మండపేట నియోజకవర్గ కోకన్వీనర్ కంకటాల మురళీకృష్ణ, చుంద్రు భార్గవ్ సాయిరాం చౌదరి పట్టణ ప్రదాన కార్యదర్శి జగతా రఘువీర్ లు హాజరయ్యారు.ఆయన ప్రమాణస్వీకారం అనంతరం ఆయనను సత్కరించారు.

## ఉపాధి పని వేళల్లో మార్పు అమలు చేయాలి ఎంపిడిఓ



**అల్లవరం,పెన్ పవర్,ఏప్రిల్ 02:**స్థానిక ఎంపిడిఓ కార్యాలయం లో బుధవారం ఉపాధి హామీ పథకం సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్ లకు ప్రోగ్రాం అధికారి బి.కృష్ణమోహన్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాల్లో పనులు చేసే వారికి ఉదయం 6 నుండి 10 వరకు తిరిగి సాయంత్రం వేళలో పని చేయించి హాజరు తీసుకోవాలని, ఓఆర్ఎస్ ఎల్ ద్రావణం అందుబాటులో ఉంచాలని ,గర్భిణీ స్త్రీలు,వయో వృద్ధులను పనుల్లో ఉంచరాదని ఆదేశించారు. వేసవిలో గ్రామాల్లో చెరువులు పూడిక తీత పనులు గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారి బి.కృష్ణ మోహన్, ఏ పి ఓ శ్రీను బాబు,టి ఏ అనిల్, ఫీల్డ్ అసిటెంట్లు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనులపై సిబ్బందికి శిక్షణ



**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 02:**సీతానగరం మండలలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏపీఓ సత్యవతి అధ్యక్షతన ఉపాధి హామీ సిబ్బందికి వారాంతపు బుధవారం నాడు సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉపాధి సిబ్బంది అందరికీ 2025 2026 సంవత్సరంనకు లక్ష్యాలను నిర్దేశించి లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయలని , ప్రతి గ్రామ

పంచాయతీలను రేపటి నుండి ముమ్మరమంగా పనులు కల్పించి ఉపాధి వేతనదారులు అందరికీ వంద రోజులు పని కల్పించాలని సగటు వేతనము 307/- రూపాయలు వచ్చేలా కొలతలు ప్రకారం పనులు చేయించాలని ఫారం పాండ్ కాలవపనులు చెరువు పనులు చేయించి మండల ప్రగతిని పెంచాలని ఎంపీడీవో యం. భారతి తెలిపారు, ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ కల్పించి మేట్‌లు తమకు కేటాయించిన విధులను పూర్తిస్థాయిలోనిర్వహించాలన్నారు.ఈ శిక్షణలో పాత పనులు, జరుగుతున్న పనులకు సంబంధించి, కొత్త పనులను గుర్తించి వాటిని ఎలా ముందుకు తీసుకెళ్లాలనే వాటిపై శిక్షణ ఇస్తున్నట్లు ప్రతి గ్రామానికి వెళ్లి గ్రామస్తులు, రైతులతో సమావేశాలు నిర్వహించాలని, వారి భాగస్వామ్యంతో ప్రభుత్వం ఆమోదించిన పనుల వివరాలను తెలపాలని సూచించారు,గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ కల్పించి మేట్‌లు తమకు కేటాయించిన విధులను పూర్తిస్థాయిలో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు,

## శ్రీ ప్రతిభ విద్యాలయలో ఘనంగా మాస్టర్ చెఫ్ పోటీలు






**- రుచికరమైన వంటకాలతో పాల్గొన్న ప్రీ ప్రైమరీ చిన్నారుల తల్లులు**

**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 02 :**మండలంలోని ధర్మవరంలో శ్రీ ప్రతిభ విద్యాలయ నందు బుధవారం ప్రీ ప్రైమరీ చిన్నారుల తల్లిదండ్రులు వివిధ రకాలైన వంటలు చేసి మాస్టర్ చెఫ్ పోటీలో పాల్గొన్నారు. ఈ పోటిల్లో చిన్నారుల తల్లులు

బి.నాగలక్ష్మి, జి.చిన్నారి, టి.నాగలక్ష్మి, ఎన్.అరుణ, ఎన్.దుర్గా భవాని, ఎస్.చంద్ర, బి.గంగా వర్షిణి, ఐ.దేవి, కె.అదర్శ పాల్గొని బీట్రూట్ దోస, కూరగాయల ఉప్మా, పోహా, హాల్వా, వెజ్ బిర్యానీ, బీట్రూట్ కర్రి, కొబ్బరి అచ్చు, ఆలు కర్రి మొదలగు రుచికరమైన వంటకాలను తయారు చేసి తీసుకొచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లులకు మాస్టర్ చెఫ్ అవార్డు మరియు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ను శ్రీ ప్రతిభ విద్యాలయ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ అందించారు. ఈ సందర్భంగా శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు తల్లులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ నాగేశ్వరావు, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సుజాత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆషారాణి, సుధా, అనంతలక్ష్మి, దుర్గాదేవి, రాజేశ్వరి, వీరాస్వామి మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి.






**ఆలమూరు,పెన్ పవర్, ఏప్రిల్ 02:**రాజమండ్రిలోని జాతీయ రహదారిలో అనుమానస్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ చేయాలని మండల పాస్టర్స్ ఫెలోషిప్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వారి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రమైన ఆలమూరులో కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో అనుమానాలను కలిగిస్తున్న పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతుని రోడ్డు ప్రమాదంగా చూడకుండా అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేయాలని, ఆయన చనిపోవడానికి గల కారణాలు కనిపెట్టి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ మేరకు పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కేజే ప్రకాష్ బాబుకు ఆయన కార్యాలయం వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని సంఘాల పాస్టర్లు, సంఘ పెద్దలు, యూత్ సభ్యులు, మహిళలు, చిన్నారులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్య పరిష్కారిస్తాం...

- సెంటర్ సుందరీకరణకు తీర్చిదిద్దుతాం
- ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం పెన్ పవర్ ఏప్రియల్ 2:**కోనసీమ ముఖ ద్వారం రావులపాలెం సెంటర్ లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పరిష్కార మార్గాలను సిద్ధం చేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.బుధ వారం హైవే అధికారుల,ఆర్ అండ్ బీ,పోలీసు అధికారులతో కలిసి రావులపాలెం సెంటర్ పరిసర ప్రాంతాలను ఎమ్మెల్యే బండారు పరిశీలించారు.

అనంతరం స్థానిక అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ నియంత్రణ పై అవగాహన సదస్సు సమావేశంలో సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కోనసీమ ముఖద్వారం వద్ద ప్రతి శనివారం వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి భక్తులకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే రావులపాలెం సెంటర్ ను కూడా సుందరీకరణకు ప్రాధాన్యం ఇస్తామని ఆహ్లాదకరంగా ఉండే విధంగా అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. సెంటర్ తగ్గట్టుగా అంచనాలను సిద్ధం చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఎమ్మెల్యే సత్యానందరావు కోరారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కె వి సత్యనారాయణ రెడ్డి, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, జక్కంపూడి వెంకటస్వామి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాళ్లకూరి వారి కి తిరుపతి వేదిక్ యూనివర్సిటీ ప్రశంసా పత్రం




**ఆలమూరు,పెన్ పవర్, ఏప్రిల్ 02:**ప్రముఖ శైవాగమ వేద పండితులు ఆలమూరు విక్రమ బట్టీశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు కాళ్లకూరి సూరి పండు కి తిరుపతి శ్రీ వేంకటేశ్వర వేదిక్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో శైవాగమ పండిత ప్రశంసా పత్రం బుధవారం తిరుపతిలో అందజేశారు. గత 21 రోజులుగా జరుగుతున్న ఆన్లైన్ క్లాసుల్లో వేదిక్ యూనివర్సిటీ ద్వారా శైవాగమ, వైఖానస, పాంచరాత్ర ఆగమశాస్త్ర విభాగాలలో నిర్వహించడం జరిగింది. ఈ క్లాసులలో పాల్గొన్న వారికి పరీక్ష నిర్వహించి పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి తిరుపతిలో వేదిక్ యూనివర్సిటీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రశంస పత్రాలతో పాటు గుర్తింపు పత్రాలను అందించారు.ఈ క్లాసులలో పాల్గొని ఉత్తీర్ణత సాధించిన కాళ్లకూరి సూరి పండు కి శైవాగమ శాస్త్ర విభాగంలో గుర్తింపు పత్రాలను ప్రశంసా పత్రం, గుర్తింపు పత్రం లను అందజేశారు. గతంలో సూరి పండు అనేక ప్రశంస పత్రాలు పొందిన విషయం విధితమే.శైవాగమ గుర్తింపు పత్రం స్వీకరించిన కాళ్ళకూరి సూరి పండు ని ఆలమూరులో పలువురు నాయకులు ఆలమూరి కి సంబంధించిన మహిళా భజన మండలి సభ్యులు అభినందించారు.

## ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ ప్రారంభం.




**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 02:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల వీరబ్రహ్మం సారథ్యంలో మండల శాఖ అధ్యక్షులు బొంతు లోకేష్ అధ్యక్షతన పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఉచిత పాలిటెక్నిక్, కెరియర్ గైడెన్స్, స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు స్థానిక ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రారంభించారు. రాష్ట్ర అధ్యక్షుడు గుత్తుల వీరబ్రహ్మం మాట్లాడుతూ సుమారు 15 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ఉచితంగా మెటీరియల్ అందించడం, పాలిటెక్నిక్ కోచింగ్ ఇస్తున్నామన్నారు.ఉత్తమ ఫ్యాకల్టీ ద్వారా క్లాసులు నిర్వహించడం జరుగుతుందని ప్రతి సంవత్సరం కోచింగ్ తీసుకున్న విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చొల్లంగి శ్రీధర్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోని ఉత్తమ స్థానానికి చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆర్థిక కార్యదర్శి వాసా దుర్గాప్రసాద్, ఆలమూరు ఎలక్ట్రికల్ ఏఇ ప్రసాద్, ఆలమూరు మండలం బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు వై వి వి రమణ, వాకా గోవిందరాజు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## కుడిపూడి దుర్గాప్రసాద్ ను పరామర్శించిన బండారు శ్రీనివాస్



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 02:**ఆలమూరు మండలం పెదపళ్ళ గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు కుడుపూడి దుర్గాప్రసాద్ తండ్రి కుడుపూడి సత్యనారాయణ (65) ఇటీవల అనారోగ్యాల కారణంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కొత్తపేట నియోజక వర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్. దుర్గాప్రసాద్ ఇంటికి స్వయంగా వెళ్లి వారి తండ్రి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బండారు శ్రీనివాస్ వెంట గారపాటి త్రిమూర్తులు,సలాది నాగేశ్వరరావు, సూరపురెడ్డి సత్య, సలాది జయప్రకాష్, (జెపి) గారపాటి శ్రీనివాస్,మాకిరెడ్డి రామకృష్ణ, నామాల సుబ్బారావు, గుడివాడ నరేష్, నాగిరెడ్డి మహేష్, తదితరులు ఉన్నారు.

## ప్రధానో ఉపాధ్యాయురాలిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 02:**సీతానగరం మండలంలో సింగవరం గ్రామపంచాయతీ పరిధిలో నాగరత్న నగర్ ఎంపీపీ పాఠశాలల్లో హెచ్ఎం కె. నాగమణి కుమారి పై జరిగిన దాడిని మండల యుటిఎఫ్ శాఖ తీవ్రంగా ఖండించింది, బుధవారం నాడు పాఠశాలల సమయం అనంతరం పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు నాగరత్న నగర్ పాఠశాలకు చేరుకున్నారు, ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ పాఠశాల హెచ్ఎం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఈ. శ్రీ మణి మాట్లాడుతూ విద్యార్థులు చేస్తున్న అల్లర్లను తప్పులను తల్లిదండ్రులకు తెలియజేయడం ఉపాధ్యాయులు బాధ్యత కానీ అలా తెలియజేయడాన్ని తప్పుగా భావించి టీచర్ పై దాడి చేయడం అమానుషం అని విధుల్లో ఉన్న టీచర్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు, మండల శాఖ అధ్యక్షుడు ఎన్. రాజు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో భాగ్యస్వామ్యులైన ఉపాధ్యాయులపై దాడులు ఇటీవల పెరుగుతున్నాయని ఉపాధ్యాయులకు రక్షణ కరువైపోయిందని ఇటువంటి సంఘటనలు జరగకుండా తల్లితండ్రులు ప్రజలు టీచర్లతో బాధ్యతీయుతంగా మెలగాలని అన్నారు, ప్రధాన కార్యదర్శి ఆర్ పాపారావు మాట్లాడుతూ, తల్లితండ్రులు విద్యార్థులు ముందే టీచర్లపై దాడి చేసి దుర్భాషలు మాట్లాడడం ద్వారా విద్యార్థులకు ఎటువంటి క్రమశిక్షణ నేర్పుతున్నారు, అలాంటప్పుడు ఆ విద్యార్థులు ఎలా భయభక్తులు కలిగి ఉంటారని ప్రశ్నించారు, పలువురు సీనియర్ ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులు మాట్లాడుతూ నిందితులను శిక్షించాలని మహిళా టీచర్లకు రక్షణ పెంచాలని డిమాండ్ చేశారు అనంతరం అధికారులకు మెమొరాండ్ లు అందించారు, ఈ నిరసనలో వివిధ ఉపాధ్యాయ సంఘాలు నేతలు ఉపాధ్యాయినులు మహిళా విభాగ కార్యకర్తలు పాల్గొన్నారు,

## ఏపీ సూపర్ కప్ 2025లో గోల్ కీపర్‌గా మెరిసిన ఆదిత్య డిగ్రీ విద్యార్థి జి నవీన్ కుమార్

- అభినందించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 2 :**స్థానిక ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో బి బి ఏ డిజిటల్ మార్కెటింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న గింజల నవీన్ కుమార్ మార్చిలో జరిగిన ప్రతిష్టాత్మకమైన ఏపీ సూపర్ కప్ 2025 పోటీలలో గోల్ కీపర్ గా రాణించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థి గింజల నవీన్ కుమార్ మార్చి 20 నుండి మార్చి 27 వరకు అనంతపురంలో జరిగిన ప్రతిష్టాత్మక ఆంధ్రప్రదేశ్ సూపర్ కప్ 2025లో గోదావరి తరపున గోల్ కీపర్‌గా అసాధారణ ప్రదర్శన ఇచ్చాడు.గోదావరి ఫుట్ బాల్ జట్టు విజేతగా నిలిచి ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. గోల్‌పోస్టుల మధ్య నవీన్ కుమార్ యొక్క అత్యుత్తమ ప్రదర్శన జట్టు విజయాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించింది, క్రీడలో అతని అంకితభావం మరియు ప్రతిభకు గుర్తింపును సంపాదించిపెట్టింది. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలలో చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా గోల్ కీపర్ నవీన్ కుమార్ ను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ, పీజీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు, ప్రిన్సిపాల్ మహమ్మద్ షాహిద్దిన్,తదితర అధ్యాపకులు అభినందించారు.

# జాలిపూడి లో అమ్మవార్ల జాతర మహోత్సవాల ఏర్పాట్లు







**జాలిపూడి గ్రామంలో 32 సంవత్సరాల తర్వాత గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, వృత్తి, వ్యాపార, పాడి పంటలతో, పిల్లాపాపలతో ప్రతి ఇంటిలో బంధుమిత్రులతో కళకళలాడుతూ ఉండాలని, కులాలకు, మతాలకు అతీతంగా, గ్రామానికి చెందిన దీపక్ నెక్స్ జెన్ అధినేత అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం సారుధ్యంలో మన ఊరి జాతర పేరిట జాలిపూడి గ్రామంలో మన జాతర, మనందరి జాతర నిర్వహిస్తున్నట్లు గాలిపూడి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ దాసరి నరసింహ రావు (బుజ్జి బాబు) తెలిపారు**

**ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 3 :** ఏలూరు రూరల్ మండలం జాలిపూడి గ్రామంలో 32 సంవత్సరాల తర్వాత నిర్వహిస్తున్న శ్రీ గంగానమ్మ తల్లి, పోతురాజు బాబు, ఆది మహాలక్ష్మమ్మ, వినుకొండ అంకమ్మ తల్లి జాతర మహోత్సవాల ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి. జాలిపూడి గ్రామంలో శ్రీ అష్టగిరి పద్మావతి, అంకమ్మ తల్లి జాతర నిలుపుటకు తార చంద్రబలయుక్తము. ఈ జాతర మహోత్సవాలు ఈనెల 16 నుండి జూన్ 1వ తేదీ వరకు జాతర జరుగుతుందని, ఏప్రిల్ 14న రాత్రి 10 గంటలకు అమ్మవారికి ముడుపు కట్టి గ్రామ పొలిమేరలలో ఆనకట్టుట, 16వ తేదీ తెల్లవారుజామున 4. 46 నిమిషాలకు అమ్మవారిని తీసుకువచ్చి కనకమెడలలో నిలబెట్టుట కార్యక్రమం ఉంటుందన్నారు.

గ్రామసంచారం :

గ్రామ సంచారంలో భాగంగా ఏప్రిల్ 17 నుండి మేళ తాళాలతో గ్రామ సంచారం. 20వ తేదీ నుండి మే 3 వ తేదీ వరకు చలిమిడి, పానకాలు సమర్పణ, మే 4న ముగ్గు కార్యక్రమం, మే 11 నుండి 21వ తేదీ వరకు ముగ్గు సంబరాలు, మే 22న జలబిందుల అభిషేకం, మే 25న ఉదయం ఏడు గంటలకు నల్ల మారెమ్మ తల్లికి చోడి పిండి రొట్టె, కారం ముద్ద చుట్టి నల్ల చీర, జాకెట్టు, నల్ల గాజులతో నైవేద్యం సమర్పించుట, అనంతరం రాత్రి 8 గంటలకు అమ్మవారిని సాగనంపుట, మే 30న రాత్రి కుంభం పోయుట, పొలిమేర తిరుగుట, అనంతరం మొక్కుబడులు చెల్లించుట జరుగుతుందన్నారు.

కొర్ల బండిని సాగనంపుట

జూన్ 1న కొర్ల బండిని అలంకరించి మేళ తాళాలు, బాణా సంచాలతో కనక మేడల వద్దకు తీసుకువచ్చి గ్రామ సంచారం చేయడం, తదుపరి సాయంత్రం 5 గంటలకు కొర్ల బండిని సాగనంపడం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ తెలిపింది.

## గ్రామ గ్రామాన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ 315 వ వర్ధంతి





రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మట్ట వీరబాబు గౌడ

**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 2 :** బహుజన విప్లవ వీరుడు మొగలు పాలకులను తరిమి కొట్టిన యోధుడు బడుగు బలహీన వర్గాల అశ జ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ 315 వ వర్ధంతి ని ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కన ఉన్న విప్పుల వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ విగ్రహానికి రాష్ట్ర గౌడ్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మట్ట వీరబాబు గౌడ, జై గౌడ సేన రాష్ట్ర కార్యదర్శి వంక రామకృష్ణ గౌడ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మట్ట వీరబాబు గౌడ, మాట్లాడుతూ బౌజన విప్లవీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ వర్ధంతిని జయంతిని,దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన బడుగు బలహీన వర్గాల ప్రజలను కలుపుకొని గౌడ కులస్తులు విజయవంతం చేయాలని అన్నారు.గౌడ కులస్తులు రాజకీయ పార్టీలకు అతీతంగా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రా లలోని గ్రామాలలో పట్టణాలలో వాడ వాడల పాపన్న విగ్రహాలు ఉన్నచోట విగ్రహాలకు పూల మాలలు వేసి లేని వద్ద పాపన్న చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి 315 వ వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేసి పాపన్న పోరాట చరిత్రను ప్రజలందరికీ వివరించాలన్నారు. బీసీ లకు రాజ్యాధికారం దిశగా ప్రతి ఒక్కరు అడుగులు వేయాలని సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాలు అందరూ ఒకటి కలిసి నడవవలసిన రోజులు రానున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గౌడ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## అవాంటెల్ కంపెనీతో జేఎన్టీయూకే అవగాహనా ఒప్పందం.

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 2 :** జెఎన్టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) లోని ఈసిఈ విభాగం ఎంటెక్ సిగ్నల్ ప్రాసెసింగ్ %ు% కమ్యూనికేషన్స్లో కొలాబొరేటివ్ ప్రోగ్రామ్ నిర్వహించేందుకు అవాంటెల్ లిమిటెడ్ కంపెనీతో బుధవారం ఉదయం విసి కాన్ఫరెన్స్ హాలు నందు ఎంఓయు కుదుర్చుకుంది. జెఎన్టియుకె నుండి ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్, ప్రసాద్, రెక్టార్ ప్రొ.కెవి. రమణ, ఓఎస్డి ప్రొ.డి. కోటేశ్వరరావు, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్.మోహన్రావులు విచ్చేయగా అవాంటెల్ లిమిటెడ్ కంపెనీ నుండి చైర్మన్,ఎండి జెఎన్టియుకె పూర్వ విద్యార్థి డా.ఏ.విద్యా సాగర్,వైస్ ప్రెసిడెంట్ (టెక్నికల్) ఎన్.శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) మరియు పూర్వ విద్యార్థి పి.శ్రీనివాస్,ఇన్ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్.ప్రసాద్,అవాంటెల్ లిమిటెడ్ కంపెనీ చైర్మన్, ఎండి డా.ఏ. విద్యా సాగర్ మాట్లాడుతూ అవాంటెల్ లిమిటెడ్ కంపెనీ విశాఖపట్నం, హైదరాబాద్ లలో మూడు దశాబ్దాల పాటు భారత రక్షణ సేవలు,అనుబంధ సంస్థలకు అనేక ప్రత్యేకమైన ఉత్పత్తులు అందించడంతో పాటు డిఫెన్స్ ప్లాట్ఫారమ్ల కోసం సైనిక ప్రమాణాలతో కూడిన పరికరాల రూపకల్పనలో నిమగ్నమై ఉందన్నారు.అవాంటెల్ లిమిటెడ్ మరియు జెఎన్టియుకెలు స్నిగల్ ప్రాసెసింగ్ ,కమ్యూనికేషన్స్ విభాగంలో పరస్పర అభివృద్ధి కోసం నాణ్యమైన ప్రచురణలు మరియు పేటెంట్లతో క్రియాశీల పరిశోధనలో పాల్గొనడానికి మరియు కొలాబొరేటివ్ ఎంటెక్ ప్రోగ్రామ్స్ అందించేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు.

అవాంటెల్ లిమిటెడ్ అధునాతన డిజిటల్ కమ్యూనికేషన్ లేబొరేటరీ, ఎంటెర్డెడ్ సిస్టమ్స్ డిజైన్ లేబొరేటరీ, రియల్ టైమ్ ఆపరేటింగ్ సిస్టమ్ లతో సిస్టమ్ డిజైన్ , ఎంబెడెడ్ లినక్స్ లేబొరేటరీ, వైర్లెస్ కమ్యూనికేషన్ లేబొరేటరీ అత్యాధునిక సాంకేతికతలతో కూడిన ప్రయోగశాలలతో ఇక్కడ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ (సిఓఈ)ను ఏర్పాటుచేయనుందన్నారు.దీనికి అదనంగా సిగ్నల్ ప్రాసెసింగ్, కమ్యూనికేషన్స్ ఎంటెక్ ప్రోగ్రామ్ కోసం ఉపయోగించబడే ప్రయోగశాలలను నిర్వహించడానికి అవాంటెల్ లిమిటెడ్ నుండి చైర్ ప్రొఫెసర్ మరియు ఇద్దరు అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణులను స్పాన్సర్ చేయనుందన్నారు. ఈ ప్రోగ్రామ్లో చేరిన విద్యార్థులు జెఎన్టియుకెలో మొదటి సంవత్సరం పూర్తి చేసిన తర్వాత ఇంటర్న్షిప్స్, పీజీ థీసిస్, ప్రాజెక్ట్ను అవాంటెల్ కంపెనీలో చేయవలసి ఉంటుందన్నారు. దీనికి గాను అవాంటెల్ లిమిటెడ్ రూ.25వేలు స్టైఫండ్ చెల్లించడంతో పాటు కోర్సు విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులకు రూ.9లక్షల ప్యాకేజీతో ప్లేస్మెంట్ కల్పిస్తోందన్నారు.

అనంతరం జెఎన్ టియుకె నుండి రిజిస్ట్రార్ ప్రొ. వి. రవీంద్రనాథ్, ఐఐఐపి%ు%టి డైరెక్టర్ ప్రొ.బి.టి. కృష్ణ, అవాంటెల్ లిమిటెడ్ నుండి ఎండి డా.ఏ. విద్యా సాగర్, వైస్ ప్రెసిడెంట్ (టెక్నికల్) ఎన్.శ్రీనివాసరావులు ఎంఓయుపై సంతకాలు చేయగా ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్ఎకె.ప్రసాద్, అవాంటెల్ లిమిటెడ్ కంపెనీ ఛైర్మన్ %ు% ఎండ్ డా.ఏ, విద్యా సాగర్లు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.అవాంటెల్ లిమిటెడ్ కంపెనీతో ఎంఓయు కొరకు ఏపిపిఎస్సీ మాజీ చైర్మన్ ప్రొ.పి.ఉదయభాస్కర్, మాజీ ఉపకులపతులు ప్రొ.ఎస్. శ్రీనివాసకుమార్, ప్రొ. జివిఆర్. ప్రసాదరాజు, ప్రొ.కె. పద్మరాజులు కృషితో ఈ ఎంఓయు జరిగిందన్నారు.ఈ కోర్సులో ప్రతీ ఏటా గరిష్టంగా 25 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఎంఓయు జెఎన్టియుకె యూనివర్శిటీలో మొదటిసారిగా ఒక ప్రముఖ పరిశ్రమతో కలిసి

సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ (సిఓఈ)ను ఏర్పాటుచేస్తున్న ప్రత్యేక ఒప్పందంగా గుర్తించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, యుసింఙె ప్రిన్సిపాల్, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్, ఈసిఈ విభాగాధిపతి, మాజీ ఉపకులపతులు, సీనియర్ ప్రొఫెసర్లు, ఈసీఈ విభాగం అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## గండి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే...

సీతంశెట్టి వెంకటేశ్వరరావు...





**దేవీపట్నం,పెన్ పవర్,ఏప్రియల్2:**మండలంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం గొందూరు గ్రామంలో వెలసిన మాతృశ్రీ గండి పోచమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో మూడవ రోజు సందర్భంగా రంపచోడవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు గండి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాతర రోజుల్లో అమ్మవారిని దర్శించుకుంటామని,గండి పోచమ్మ అమ్మవారు చాలా మహిమగల అమ్మవారిని, కోరికలు తీర్చే తల్లి గండి పోచమ్మ తల్లి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి లక్ష్మి కుమార్,కత్తుల చల్లారెడ్డి,గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

## భవనం నుంచి పడి కార్మికుడు మృతి



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 2 :** ప్లాంట్ నిర్మాణ పనులు చేస్తూ ప్రమాదవశాత్తూ జారిపడి ఓకార్మికుడు మృతి చెందిన సంఘటన స్థానిక ఏడీబీ రహదారిలో ఉన్న రిలయన్స్ బయో ఎనర్జీ ప్లాంట్ (ఫేజ్- 2)లో బుధవారం చోటుచేసుకుంది. పిఠాపురం మండలం ఫకృద్దీన్ పాలెం గ్రామానికి చెందిన రంగనాథం నాగబాబు (40) స్థానిక రిలయన్స్ పరిశ్రమలో కార్మికుడుగా పనిచేస్తున్నాడు. పరిశ్రమలో ప్లాంట్ నిర్మాణ పనులు జరిగే సమయంలో అదుపుతప్పి పైనుంచి జారిపడి తీవ్రంగా గాయాలపాలయ్యాడు. గాయపడ్డ క్షతగాత్రుడిని యాజమాన్యం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటి అతడు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈవిషయంపై పెద్దాపురం ఎస్ఐ వి. మౌనిక కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ధైర్యంగా ఉండండి కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా నేనుంటా.





–వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.

**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 2:** ధైర్యంగా ఉండండి పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా నేనుంటానని ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు నియోజకవర్గ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. రౌతులపూడి మండలం ఎస్ పైడిపాల గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు బుధవారం మండల కేంద్రమైన కిర్లంపూడి ముద్రగడ నివాసంలో వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల గ్రామంలో రెండు వర్గాల మధ్య జరిగిన గొడవలో తమకు న్యాయం చేయాలని గిరిబాబును వారు కోరారు. దీంతో గిరిబాబు స్పందిస్తూ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా నేనుంటానని , గ్రామంలో అధికార పార్టీ ఒత్తిళ్లకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. గ్రామంలో వైసిపి కార్యకర్తలు అందరూ కలిసిమెలిసి ఉండటమే కాకుండా, శాంతియుతంగా ఉండి సంయమనం పాటించాలని వైసీపీ నాయకులను,కార్యకర్తలను గిరిబాబు కోరారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిని రాజకీయం చేయెుద్దు

టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మహాసేన రాజేష్




**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 2 :** మత ప్రబోధకులు పాస్టర్ ప్రవీణ్ మృతిని రాజకీయం చేయెుద్దని త్వరలో అన్ని వాస్తవాలు వెల్లడవుతాయని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి, మహాసేన రాజేష్ అన్నారు. బుధవారం కాకినాడ స్మార్ట్ సిటీ ప్రెస్ క్లబ్ లో మహాసేన రాజేష్ జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రా తెలంగాణలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి మిస్టరీగా మారిందన్నారు. ప్రవీణ్ మృతి ప్రమాదవశాత్తు జరిగిందని అనిపిస్తుందన్నారు. ఇదే అవకాశంగా కొందరు రాజకీయ పార్టీల నేతలు రాజకీయ కోణంగా చేస్తున్నారని ఆరోపించారు. ప్రవీణ్ పగడాల మృతి పై మాజీ ఎంపీ హర్షకుమార్, జూపూడి ప్రభాకర్, కే.ఎ పాల్ రాజకీయం చేయాలని చూస్తున్నారన్నారు. క్రైస్తవ సంఘాలను పక్క దోవ పట్టిస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రవీణ్ శరీరంపై ఎటువంటి అనుమానాస్పద గాయాలు లేవని డాక్టర్లు పోస్టుమార్టం నివేదికలో చెప్పడం జరిగిందన్నారు. దయచేసి ప్రతిఒక్కరూ సంయమనం పాటించాలని,పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారని, త్వరలో దర్యాప్తు నివేదికలు వస్తాయని తెలిపారు.

## ప్రమాదవశాత్తు జారిపడి ఇద్దరు మృతి





**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 2 :** ప్రమాదవశాత్తు ఏలేరు కాలువలో పది ఓకే కుటుంబానికి చెందిన ఓ యువకుడు, ఓ బాలుడు మృతి చెందిన సంఘటన కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే యానాంకు చెందిన కొప్పాడ సత్తిబాబు, తిరమూడి రాజు కుటుంబాలు ఈ నెల ఒకటవ తేదీన నూకాలమ్మ దర్శనానికి వచ్చారు. దర్శనం అనంతరం సమీపంలోని ఓ తోటలో వంట వండుకుని కుటంబ సమేతంగా అందరూ కలిసి భోజనాలు ముగించుకుని ఆనందంగా
గడిపారు. ఇంతలో కొప్పాడ బాలు (20), తన మేనల్లుడు అయిన తిరుమాడి నాగ విశాల్ వర్మ (8) స్థానిక ఏలేరు కాలువలోకి స్నానానికి వెళ్ళారు. సాయంత్రం అయినా వారు రాకపోవడంతో వీరికోసం ఎదురు చూసిన కుటుంబ సభ్యులకు వారి ఆచూకీ దొరకలేదు. ఈ విషయాన్ని గ్రామ పెద్దలకు తెలియచేయడంతో స్థానిక పోలీసులకు వారు సమాచారం అందించారు. అప్పటికే చీకటి పడిపోవడంతో మర్నాడు ఉదయాన్నే ఎస్ఐ వి. మౌనిక, అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లతో ఏలేరు కాలువలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈలోగా బాలుడు వర్మ మృతదేహం ఉదయం కనుగొన్నారు. బాలు మృతదేహం కోసం మరో మూడు గంటల వరకు పోలీస్, అగ్నిమాపక
సిబ్బంది ఏలేరు కాలువలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టడంతో సాయంత్రానికి బాలు మృతదేహం లభ్యమయ్యింది. రెండు మృతదేహాలను శవపంచనామా నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పెద్దాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలుకు తల్లి తండ్రితో పాటు చెల్లి హారిక ఉంది. ఆ కుటుంబాలు చిరు ఉద్యోగాలతో జీవనం సాగిస్తుండగా మృత్యువు కబళించడంతో ఆ కుటుంబ సభ్యులు పెట్టిన రోదన చూపరులను కంటతడి పెట్టించాయి. బాలుడు వర్మ నాల్గవ తరగతి చదువుతూ మేనమామతో ఉంటున్నాడు. ఎనిమిదేళ్ల ప్రాయంలోనే మృత్యువు బాలుడుని కాటేయడంతో రెండు కుటంబాలు శోక సంద్రంలో మునిగిపోయాయి.

## ప్రవీణ్ పగడాల మృతికి సంతాపం శాంతి ర్యాలీ.





**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రిల్4:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాస్టర్స్ ఫెల్లోషిప్ ఆధ్వర్యంలో బుధవారం అడ్డతీగల గ్రామంలో స్వర్గీయ ప్రవీణ్ పగడాల యొక్క విచారణ వేగవంతం కావాలని ఆకాంక్షిస్తూ, శాంతి ర్యాలీ నిర్వహించారు సుమారు 800 మందితో ర్యాలీ సాగింది. స్థానిక అడ్డతీగల మండల ఫెలోషిప్ నాయకులు మరియు వై రామవరం, గంగవరం మండలంలో ఉన్న దైవజనులు మరియు ఆయా సంఘమున విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొనీ అందరూ ముక్తకంఠముతో క్రైస్తవుల ఐక్యత వర్ధిల్లాలని, క్రైస్తవులపై దాడులు అరికట్టాలని, పాస్టర్ ప్రవీణ్ పోస్టుమార్టం రిపోర్ట్ పారదర్శకంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, స్థానిక తహసిల్దారు కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ తేజస్విని కి మెమోరండం అందజేశారు. అనంతరం అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.నరసింహమూర్తి కి మెమోరాండం అందజేశారు. జిల్లా అధ్యక్షులు రెవరెండ్ ఎం. నిస్సి కుమార్ అధ్యక్షత వహించగా జిల్లా జాయింట్ సెక్రెటరీ రెవరెండ్ ఎం. విక్టరీ ఇమ్మానియేల్, కే. జకర్య, బిషప్ జి శ్రీకాంత్ ,యోసేపు రాజు ,నవీన్ కుమార్, సహన సాగర్, రమణ పాల్, సమర్పన్ కుమార్, పాల్ బాబు, సుధా బాబు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆటిజం... అధిగమిద్దాం



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 2 :** జన్యుపరమైన కారణాలతో సాధారణ జీవితం గడపడానికి కష్టపడుతున్న పిల్లల యొక్క ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు తగిన శ్రద్ధ తీసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు ఎంఎల్ శివజ్యోతి అన్నారు. పట్టణ పరిధిలోని స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటిజం బారినపడిన పిల్లలతో కేక్ కట్ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో అనేక మంది పిల్లలు ఆటిజం సమస్యను ఎదుర్కొంటునని, దేశంలో ప్రతీ 68 మంది పిల్లల్లో ఒక్కరు ఆటిజంతో బాధపడుతున్నారని సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివింట్ ఆటిజం (సీడీసీ) నివేదికలు చెప్తున్నాయన్నారు. ఆటిజంపై అవగాహన లేని తల్లిదండ్రులు కొందరు ఉండగా, పిల్లలకు దానిని పెద్ద జబ్బుగా భావించే తల్లిదండ్రులు మరికొందరు ఉన్నారన్నారు. చిన్న పిల్లల్లో మెదడు ఎదుగుదల లోపంతో ఆటిజం వస్తుందని, వీరిలో చాలా మందికి తెలివితేటలు పూర్తిగా లేకపోవడం, పరస్పర సంభాషణలు సరిగ్గా లేకపోవడం, చెప్పాలనుకున్నది సరిగ్గా చెప్పకపోవడం, భావాలను వ్యక్తం చేయలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఒకవేళ ఆటిజం లక్షణాలు బయటపడితే వైద్యుల సలహా మేరకు తగిన చికిత్స చేయించి జాగ్రత్తలు పాటించి పిల్లలను కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ఉపాధ్యాయుడు బి. దుర్గాప్రసాద్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎపిటి నూతన పరిపాలనా భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

- పాల్గొన్న ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ





**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 2 :** ఆంధ్ర పాలిటెక్నిక్ నందు నూతనంగా నిర్మించిన నూతన పరిపాలన భవనాన్ని శాసనసభ్యులు వనమాడి కొండబాబు, శాసనమండలి సభ్యులు కర్రీ పద్మశ్రీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఆంధ్ర పాలిటెక్నిక్ నందు సుమారు నాబార్డు ఆర్.ఐ.డి.ఎఫ్. నిధులు నాలుగు కోట్ల రూపాయలతో నూతన పరిపాలన భవన నిర్మించడం జరిగిందని,గత తెలుగుదేశ ప్రభుత్వ హయంలో హాస్టల్ బిల్డింగ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టగా గత ఐదేళ్ల కాలం లో వాటిని పూర్తి చేయలేకపోయారని, ఆంధ్ర పాలిటెక్నిక్ నందు కొన్ని బ్లాకులు శిథిలావస్థకు చేరుకోవడం జరిగిందని, రాబోయే కాలంలో వాటి స్థానంలో నూతన భవనాలను నిర్మించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణ, సాంకేతిక విద్య డైరెక్టర్ పద్మారావు, ప్రిన్సిపాల్ నల్లి జనార్దన్ రావు, ప్రాంతీయ సంచాలకులు జే. సత్యనారాయణమూర్తి,ఆధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చీలి అశోక్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్



**పెనుమంట్ర(ఇరగవరం), పెన్ పవర్, ఏప్రిల్-02:** రేలంగి (చీలి వారి పేట) గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ చీలి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చుక్కా సాయిబాబు, ఇరగవరం ఎస్సై జానా సతీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలీబాల్ టోర్నమెంట్ గ్రామంలో నిర్వహించడం అభినందనీయం అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు పోటీ తత్వాన్ని పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ సెక్రటరీ కామన రాంబాబు, కాసగాని రామకృష్ణ, షేక్ అక్బర్, చీలి వంశి, నాగేశ్వరరావు, మనోజ్ , సత్యనారాయణ, యువత పాల్గొన్నారు.

## భాష్యం స్కూల్లో ఘనంగా ఆరవ వార్షికోత్సవ వేడుకలు




**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 2:** జగ్గంపేట రావులమ్మ నగర్ లోని భాష్యం స్కూల్లో బుధవారం ఆరవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమిక్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఆరు సంవత్సరాలుగా తమను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భాష్యం పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని తెలియజేశారు. విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలతో మానసికఉత్సాహం కలుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పిరమిడ్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భాష్యం విద్యాసంస్థల భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, జోనల్ ఇంచార్జ్ గోవిందరాజు విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు




**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 2:** ఎవరైనా సరే గ్రామాల్లో శాంతిభద్రతాలకు భంగం కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ హెచ్చరించారు. గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో రిప్ రాప్ గా తిరుగుతున్న 9 మందిని పోలీసులు పట్టుకొని బుధవారం జగ్గంపేట సర్కిల్ ఆఫీసుకి తీసుకువచ్చారు. జగ్గంపేట సీఐ వై ఆర్ కె వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. సత్ప్రవర్తన కోసం వారిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు.

# అప్పలరాజును వెంటాడుతున్న కేసులు



**శ్రీకాకుళం, ఏప్రిల్ 2, పెన్ పవర్:** శ్రీకాకుళం జిల్లాలో రాజకీయం అంతా ఇప్పుడు సీదిరి అప్పలరాజు చుట్టూనే నడుస్తోంది. ఒకప్పుడు మంత్రిగా ఉన్న ఆయన ఇప్పుడు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తోంది. మాజీ మంత్రి, పలాస నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ సీదిరి అప్పలరాజుకు పోలీస్ కేసులు వెంటాడుతున్నాయి. తాజాగా ఆయనపై కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ఢిల్లీరావు అనే వ్యక్తి అనుమానాస్పద మృతి కేసు దర్యాప్తులో జాప్యం జరుగుతుందంటూ శుక్రవారం పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేసినందుకుగాను కేసు నమోదు చేశారు పోలీసులు. విధులకు ఆటంకం కలిగించారంటూ అప్పలరాజుతో పాటు మరో 16 మందిపైన కేసు నమోదు చేశారు.రాష్ట్రంలో ఎప్పుడూ పొలిటికల్ హీట్ తో రగిలిపోయే నియోజకవర్గాల్లో పలాస నియోజకవర్గం ఒకటి. ఇక్కడ ఏ పార్టీ అధికారంలో ఉన్న నిత్యం ఏదో ఒక అంశంపై రచ్చ జరుగుతూ వార్తలలో ఉంటుంది ఈ నియోజకవర్గం. రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలు పక్కన పెడితే ఇక్కడి నేతలను పోలీసు కేసులు వెంటాడుతూ ఉంటాయి. ప్రతిపక్ష వైసీపీకి చెందిన మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుపై కూటమి ప్రభుత్వం వచ్చాక మూడు కేసులు నమోదయ్యాయి. వీటికి తోడు ఇప్పుడు తాజాగా మరో కేసు నమోదు కావడంతో కేసుల సంఖ్య నాలుగుకి చేరింది. తాజాగా పోలీసుల విధులకు ఆటంకం కల్పించారంటూ శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.పలాస మండలం నీలావతికి చెందిన ఢిల్లీరావు అనే పౌర హక్కుల సంఘం నేత అనుమానాస్పద మృతి కేసు విషయమై శుక్రవారం(మార్చి 28) మృతిని భార్య కమల, గ్రామ పెద్దలతో కలిసి మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేశారు. ఢిల్లీ రావు మృతికి కారణం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. 3 నెలలు గడిచినా ఇప్పటికీ పోలీసులు మృతికి కారణం ఏంటనేది చెప్పలేకపోతున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, మాజీ మంత్రికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దర్యాప్తు వేగవంతం చేసి నెల రోజుల్లో ఢిల్లీ రావు మృతికి కారణం ఏంటనేది స్పష్టం చేస్తామని చివరకు పలాస ఇంఛార్జ్ డీఎస్పీ వెంకట అప్పారావు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు అప్పలరాజు.అయితే అదే రోజు అదే పోలీస్ స్టేషన్ లో ఎస్పీ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రీవెన్స్ జరుగుతు ఉంది. కాసేపటిలో కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ కి రాష్ట చేరుకుంటారనగా మాజీ మంత్రి అప్పలరాజు నిరసనకు దిగారు. దీంతో గుంపుగా ధర్నా చేపట్టి పోలీసుల విధులకు ఆటంకం కలిగించారంటూ అప్పలరాజుతో సహా మరో 16 మంది పైన పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటికే సీదిరి అప్పలరాజుపై కూటమి ప్రభుత్వం వచ్చాక వివిధ అభియోగాలపై జిల్లాలో మూడు కేసులు నమోదు కాగా తాజాగా ఇపుడు ఆయనపై మరో కేసు నమోదయింది.తనపై పోలీసులు తాజాగా మరో కేసు నమోదు చేయటంపై మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఘాటుగానే స్పందించారు. మేము ధర్నా చేసామని మాపై ఈఎఫ్ఐ నమోదు చేస్తే.. ఢిల్లీ రావు మృతి చెంది మూడు నెలలైన కనీస వివరాలు వెల్లడించకుండా విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులను ఏం చెయ్యాలని ప్రశ్నించారు. ఇది మీ రోజు.. తైతక్కలు ఆడండి మేం భరిస్తాం. కానీ మా రోజు వచ్చినపుడు మాత్రం ఇంతకన్నా గట్టిగా మీ చేత తైతక్కలాడిస్తాం అని మంత్రి పోలీసులను హెచ్చరించారు. ఈ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో తనపై నాలుగు కేసులు పెట్టారని, రానున్న నాలుగేళ్లలో ఇంకా తనపై ఎన్ని ఈఎఫ్ఐ లు వేయాల్సి వస్తాదో అని అన్నారు.తెప్పల ఢిల్లీరావు అనే ఉద్ధానం వాసి మృతి కేసులో నిజనిజాలు వెల్లడించండని అనేకసార్లు డిఎస్పీకి వినతిపత్రాలు ఇచ్చామన్నారు. పోలీసులు రెండు రోజుల్లో, వారం రోజుల్లో చెబుతామని చెప్పి ఎంతకీ తేల్చకపోతే తాము వెళ్లి స్టేషన్ ముందు ధర్నా చేశామని చెప్పారు. ప్రశ్నించే వారిపై ఈఎఫ్ఐ లు వేస్తామంటే అదేం పరిపాలన అని మండిపడ్డారు. ప్రభుత్వ పెద్దలు, ప్రజా ప్రతినిధులు ఖచ్చితంగా గట్టిగా సమాధానం చెప్పే రోజు వస్తాదని అన్నారు. మరోవైపు, మాజీ మంత్రి అప్పలరాజు తోపాటు మరో 16 మందిపైన పోలీసులు కేసు నమోదు చేయటంపై మృతుడు ఢిల్లిరావు భార్య తెప్పల కమల సైతం స్పందించారు. 50 ఏళ్లకే నా భర్తను దారుణంగా చంపేశారని, దానిపై పోలీసుల నుండి సరైన రెస్పాన్స్ లేకపోతే ఎస్పీకి వినతి పత్రం ఇచ్చేందుకు గ్రామ పెద్దలు, మిగతా సర్పంచులతో కలిసి వెళ్ళానని కమల చెప్పారు. తనకు న్యాయం చేయండి అని ఎస్పీ కలిసి అడగడానికే తాము వెళ్ళామని చెప్పారు. తన భర్త చనిపోయాక 3నెలలుగా తాను, తన కొడుకు దిక్కులేని వారీగా ఉంటున్నామనిఆమె అవేదన వ్యక్తం చేశారు. ఇలా మాపై కేసులు పెట్టీ ఈరోజో రేపో మమ్మల్ని కూడా చంపేసేటట్టు ఉన్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు.ఇదిలావుంటే, మరో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి పోలీసులు నోటీసులు పంపారు. క్వార్జ్ అక్రమంగా తరలించారా? లేదా? సోమిరెడ్డి ఆరోపణల్లో నిజమెంత? స్టేషన్‌కు వచ్చి సమాధానం ఇవ్వండి అంటూ మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి నోటీసులు ఇచ్చారు పోలీసులు. నెల్లూరు జిల్లా తాటిపర్తిలో రుస్తుం మైన్స్ కేసులో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి నోటీసు ఇచ్చిన పోలీసులు.. విచారణకు రావాలంటూ సూచించారు. నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు కాకాని ఇంటికి వెళ్లిన సమయంలో ఆయన అందుబాటులో లేకపోవడంతో ఇంటి గేటుకు నోటీసులు అంటించారు.రుస్తుం మైన్స్ కేసులో ఇప్పటికే ఏడుగురిపై ఈఎఫ్ఐ నమోదు చేసిన పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో కాకాని పేరును ర4గా చేర్చారు. పోదలకూరు మండలం తాటిపర్తి రుస్తుం మైన్స్‌లో అక్రమంగా వైట్ క్వార్జ్ తరలించారంటూ 2024లో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఫిర్యాదు చేయడంతో పాటు క్వారీ వద్ద నిరసన చేపట్టారు. ఆ కేసుకు సంబంధించి ప్రస్తుతం విచారణ చేస్తున్న పోలీసులు.. కాకాని గోవర్ధన్ రెడ్డిని విచారణకు పిలిచారు. ఈ కేసులో కాకాని ఇప్పటికే ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. తనపై తప్పుడు కేసు పెట్టారని ఇప్పటికే ఆరోపించిన కాకాని ఎలాంటి విచారణకైనా సిద్ధమని ప్రకటించారు. నోటీసులు ఇచ్చేందుకు వెళ్లిన సమయంలో కాకాని అందుబాటులో లేరు. మరి పోలీసుల నోటీసులపై ఏ విధంగా స్పందిస్తారు? విచారణకు హాజరు అవుతారా లేదా ఉన్న ఉత్కంఠ నెలకొంది.

# జనసేనలో పెరుగుతున్న ఆశవాహులు



**విశాఖపట్టణం, ఏప్రిల్ 2, పెన్ పవర్:** జనసేన కూటమిలో మిత్రపక్షంగా ఉండి అధికారంలోకి వచ్చింది. పవన్ కళ్యాణ్ తో పాటు ముగ్గురు మంత్రులు అయ్యారు. ఇద్దరికి ఎమ్మెల్సీ పదవి దక్కింది. అయితే మరో ఇద్దరు కీలక నేతలు వెయిటింగ్ లో ఉన్నారు. జనసేన పార్టీ లో కీలకంగా ఉన్న బొలిశెట్టి సత్యనారాయణతో పాటు శివశంకర్ లు పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికలలోనూ వారికి ఎక్కాడ ఎమ్మెల్యే సీట్లు దక్కలేదు. అయితే అధికారంలోకి రావడంతో తమకు కీలకమైన నామినేటెడ్ పదవులు కానీ, ఎమ్మెల్సీ పదవులు కానీ వస్తాయని ఆశించారు. కానీ ఇద్దరు నేతలకు మాత్రం పది నెలల నుంచి పవన్ కల్యాణ్ నిర్ణయాలు నిరాశపరుస్తున్నాయనే చెప్పాలి. ఎందుకంటే వారిద్దరూ ఉత్తరాంధ్రలో పార్టీకి అండగా నిలిచిన వారిలో ముఖ్యులు కానీ ఇప్పటి వరకూ వారికి ఏ పదవి దక్కలేదు. అనేక నెలలుగా ఎదురు చూస్తున్న వారికి ప్రతి సారీ నిరాశ ఎదురవుతుంది. అసలు పవన్ కల్యాణ్ దృష్టిలో వీరున్నారా? లేదా? అన్నది కూడా అనుమానంగానే ఉంది. ఎందుకంటే సామాజికవర్గం తేడా కొడుతుందని చెబుతున్నారు. ఇప్పటికే అన్ని పదవులు ఒకే సామాజికవర్గానికి చెందిన వారికి ఇవ్వడంపై కూడా ఇతర సామాజికవర్గాల వారు కొంత ఇబ్బంది పడే అవకాశముందన్న అంచనాలు వీరి పదవుల ఆశలపై నీళ్లు కుమ్మరిస్తున్నాయి. పవన్ కల్యాణ్ తమకు ప్రాధాన్యత ఇవ్వాలని భావించినా సామాజికవర్గం అడ్డుగా వస్తుందేమోనన్న ఆందోళన వారిలో నెలకొంది. త్వరలో ఏ పోస్టు ఖాళీ అయినా వీరికి అవకాశం వస్తుందా? రాదా? అన్నది అనుమానంగానే ఉంది.శివశంకర్ ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ 2018లో స్వచ్ఛంద పదవి విరమణ చేసి జనసేన పార్టీలో చేరారు. విజయనగరం జిల్లాకు చెందిన ఆయన తొలుత హైడ్రో జియాలజిస్ట్ గా పని చేశారు. 1995లో గ్రూప్ 1కు ఎంపికై వాణిజ్య పన్నుల శాఖలో పలు ముఖ్య బాధ్యతలను నిర్వర్తించారు. అంబేద్కర్, ఫూలే సిద్ధాంతాలతో ప్రభావితమైన శివశంకర్ శ్రీకాకుళంలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నారు. పవన్ కల్యాణ్ ఆలోచన విధానాలకు, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై 2018లో ఉద్యోగానికి రాజీనామా చేసి జనసేనలో చేరారు. అప్పటి నుంచి పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాలుపంచుకొంటూ, పార్టీ అప్పగించిన బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం పార్టీ ప్రధాన అధికార ప్రతినిధిగా ఉన్నారు. కానీ శివశంకర్ కు ఇంత వరకూ పార్టీ పదవి తప్ప ఎలాంటి పదవి దక్కలేదు.మరో కీలక నేత బొలిశెట్టి సత్యనారాయణ. ఈయన విశాఖపట్నానికి చెందిన నేత. ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంనుండి 16వ లోక్‌సభకు పోటీ చేయలేకపోయారు. ఆయన 2014 భారత సార్వత్రిక ఎన్నికల్లో భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థిగా ఓడిపోయారు. ఆయన వృత్తి రీత్యా వ్యాపారవేత్త. తర్వాత జనసేనలో చేరి కీలకంగా మారారు. పవన్ కల్యాణ్ సిద్ధాంతాలు నచ్చి ఆయనపార్టీలో చేరి ఉత్తరాంధ్రలో పార్టీ బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేశారు. పార్టీ కష్ట సమయంలో ఉన్నప్పుడు జనసేన గొంతుగా మారారు. పవన్ కల్యాణ్ తీసుకునే ప్రతి నిర్ణయాన్ని ఆయన సమర్థించుకుంటూ వస్తున్నారు. కానీ గత పది నెలల నుంచి ఆయన పెద్దగా యాక్టివ్ లేకపోవడం గమనార్హం. ఎందుకంటే.. పదవి వస్తుందని ఆశపెట్టుకున్న బొలిశెట్టి సత్యనారాయణ గత ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోవడంతో పాటు నామినేటెడో పదవి కూడా రాకపోవడంతో ఒకింత అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. అయినా ఆయన తాను జనసేనలోనే కొనసాగుతానని, పవన్ కల్యాణ్ వెంటే నడుస్తునానని చెబుతున్నారు.

# ఎన్నాళ్లీ ఎదురు చూపులు

**నెల్లూరు, ఏప్రిల్ 2, పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు దాటి పోతుంది. త్వరలో ఏడాది పాలన పూర్తి కావస్తుంది. అయినా ఇప్పటి వరకూ నామినేటెడ్ పోస్టుల భర్తీ కొంత వరకే జరిగింది. రెండు విడతలుగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసినా కూటమిలోని జనసేన, బీజేపీతో పాటు తమ పార్టీ నేతలకు పంచాల్సి రావడంతో అందరికీ అవకాశం ఇవ్వలేకపోయారు. ఇప్పుడు మూడో దఫా జాబితాను విడుదల చేస్తామని సిద్ధంగా ఉండాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఉగాది నాటికి మూడో విడత నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తారని అందరూ భావించారు. కానీ ఉగాది వెళ్లి పోయినా నామినేషన్ పోస్టుల ఊసే లేకపోవడంతో తెలుగు తమ్ముళ్లలో నిరాశ కనపడుతుంది.వచ్చే మహానాడుకు నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు ఉన్నారు. మహానాడుకు ఇంకా రెండు నెలలకు పైగానే సమయం ఉంది. గత ఏడాది సెప్టంబరులో తొలి జాబితాను చంద్రబాబు విడుదల చేశారు. మొత్తం ఇరవై కార్పొరేషన్లను నాడు భర్తీ చేశారు. దాదాపు తొంభయి తొమ్మిది మందికి పదవులు లభించాయి. రెండో విడత నామినేటెడ్ పోస్టులను గత ఏడాది నవంబరులో భర్తీ చేశారు. 59 మందికి నామినేటెడ్ పదవులు ఇచ్చారు. గత ఎన్నికల్లో సీట్లను త్యాగం చేసిన వారితో పాటు పార్టీ కోసం శ్రమించిన వారికి పదవులను ఇస్తామని చంద్రబాబు పదే పదే చెబుతున్నారు. ఇందుకోసం ఎమ్మెల్యేల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటానని, వారి నుంచి పూర్తి స్థాయిలో పేర్లు అందలేదని కూడా చంద్రబాబు చెప్పారు.తాజాగా మూడో విడతగా ఏఎంసీ ఛైర్మన్ లతో పాటు మార్కెట్ కమిటీలతో పాటు దేవాదాయాలకు చెందిన కమిటీలను కూడా భర్తీ చేస్తామని చంద్రబాబు చెప్పారు. దీనిపై తమ్ముళ్లు ఆశలు పెట్టుకున్నారు. ఏడాది చూస్తుండగానే గడచిపోయిందని, ఇప్పటి వరకూ తమకు గుర్తింపు లభించలేదని వారు అంటున్నారు. కొన్ని రోజులుగా చంద్రబాబు నియోజకవర్గాల నుంచి నివేదికలను తెప్పించుకుని ఆయన కసరత్తు చేస్తున్నారు. మూడో విడత కూడా పూర్తిగా భర్తీ చేసే అవకాశం కనిపించడం లేదు. కొన్ని ఖాళీలుగా ఉంచి అసంతృప్త నేతలకు ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నారు. నామినేటెడ్ పోస్టులకు అరవై వేల పైచిలుకు దరఖాస్తులు రావడంతో వాటిని వడపోత పట్టేందుకు చంద్రబాబు శ్రమిస్తున్నారు.చిన్నదైనా, పెద్దదైనా నామినేటెడ్ పోస్టులకు ఎంపిక చేస్తే దాని బాధ్యతలను చేపట్టాలని చంద్రబాబు ముందుగానే నేతలకు సంకేతాలు పంపారు. టిక్కెట్లు కోల్పోయిన వారితో పాటు పార్టీకి కష్టకాలంలో పనిచేసిన వారికి మాత్రమే నామినేటెడ్ పోస్టులను గుర్తించి భర్తీ చేయాలన్న నిర్ణయంతో పార్టీ అధినేత చంద్రబాబు ఉన్నారు. అయితే ఇందులో కూడా బీజేపీ, జనసేనలకు కొన్ని కేటాయింపులు జరపాల్సి రావడంతో పాటు సామాజికవర్గాల వారీగా నియామకాలు చేపట్ట వలసి ఉండటంతో కసరత్తు సుదీర్ఘంగా సాగుతుంది.

# అమరావతి, విశాఖలపై ఫోకస్



**విజయవాడ, ఏప్రిల్ 2, పెన్ పవర్:** కూటమి సర్కార్ అమరావతితో పాటు విశాఖ అభివృద్ధిపై కూడా ఫోకస్ పెట్టిందా.. విశాఖను ఆర్థిక రాజధానిగా మలిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుందా.. అమరావతి, విశాఖను కూటమి సర్కార్ రెండు కళ్లుగా భావిస్తుందా. ఈ రెండు నగరాల అభివృద్ధిని బ్యాలెన్సింగ్ చేసేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందా.. అమరావతి, వైజాగ్ డెవలెప్‌మెంట్ కోసం ప్రభుత్వం ఏం చేయబోతోంది. ఏపీకి అద్భుతమైన రాజధానిని నిర్మించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల మంత్రం జపించినా కూటమికే జై కట్టారు ప్రజలు. వైసీపీ గెలిస్తే.. విశాఖ రాజధాని అవుతుందని తెలిసినా.. ఆ ప్రాంత ప్రజలు కూటమికే పట్టం కట్టారు. ఐతే విశాఖ ప్రజలు ఎక్కడ నిరుత్సాహ పడిపోకుండా కూటమి సర్కార్ పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తుందట.కూటమి సర్కార్ పవర్‌లోకి వచ్చిన డే వన్ నుంచి అమరావతి నిర్మాణపనుల విషయంలో యాక్షన్ ప్లాన్‌ని రెడీ చేసుకొని ముందుకు వెళ్తోంది. అదే సమయంలో రాయలసీమ ఉత్తరాంధ్రాకు కూడా సమన్యాయం చేసేలా ప్రణాళికలను రూపొందించిందట కూటమి సర్కార్. అమరావతితో పాటు విశాఖకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తోంది. విశాఖను ఐటీ హబ్‌గానూ పారిశ్రామిక కేంద్రంగానూ తీర్చిదిద్దడానికి ఉన్న అన్ని అవకాశాల్ని వాడుకుంటోంది. అలా విశాఖపట్నం వాసుల కలలను నెరవేర్చే పనిలో సక్సెస్ అవుతోందని లోకల్ టాక్.విశాఖ పర్యటనకు వచ్చిన మంత్రి నారా లోకేశ్.. ఈ ప్రాంతాన్ని ఐటీ హబ్‌గా మార్చుతామని ప్రకటించారు. విశాఖలో రానున్న ఐదేళ్లలో ఏకంగా 5 లక్షల ఐటీ ఉద్యోగాలు వచ్చేలా చూస్తున్నామని అన్నారు. అంతర్జాతీయ నగరంగా, ఆర్థిక రాజధానిగా విశాఖను తీర్చిదిద్దుతామన్నారు. విశాఖ ఏపీకే గొప్ప నగరంగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారువిశాఖ గురించి గొప్పగా చెప్పడమే కాకుండా విశాఖకు కూటమి ప్రభుత్వం ఏమి చేసింది ఏమి చేయబోతోంది క్లారిటీ ఇచ్చేశారు లోకేశ్. ఇలా విశాఖ రాజసం కానీ రాజధాని హోదా కానీ ఎక్కడా తగ్గకుండా ప్రభుత్వం ముందుకు వెళ్లేలా కనిపిస్తోందని లోకల్ పీపుల్స్ చర్చించుకుంటున్నారట.మంత్రి లోకేశ్ మొత్తం విశాఖ అభివృద్ధిపై ఫోకస్ పెడితే.. సీఎం చంద్రబాబు అమరావతి గురించి ఎక్కువగా చెబుతుంటారు. ఏ సభకు వెళ్లినా. ఏ కార్యక్రమానికి వెళ్లినా? అమరావతి అద్భుతంగా తీర్చుదిద్దుతామని చంద్రబాబు ప్రస్తావిస్తారు.ఇలా రెండు నగరాలను డెవలప్‌చేసేలా కూటమి సర్కార్ దూసుకెళ్తోందని అన్నివర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ విషయంలో విశాఖ జనాలు కూడా ఫుల్ ఖుషీ అవుతున్నారట. ఏది ఏమైనా అమరావతి, విశాఖ రెండింటినీ కరెక్ట్‌గా బాలెన్స్ చేసుకుంటూ వెళ్తున్నారని బలమైన టాక్ జనాల్లోకి వెళ్లిపోయిందట.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై రోజుకో ట్విస్ట్

**విశాఖపట్టణం, ఏప్రిల్ 2, పెన్ పవర్:** వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణపై రోజుకో ట్విస్ట్ వెలువడుతూనే ఉంది. ఇటీవలే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై తమ స్టాండ్ ఏమీ మారలేదు అంటూ కేంద్రం స్పష్టం చేసిన విషయం తెలిసిందే. దీనిపై అక్కడి కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే లేటెస్ట్ గా విశాఖ ఉక్కు పరిశ్రమను బలోపేతం చేసే అంశంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కేంద్ర బృందం భేటీ అయింది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నాయని ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు భారత ప్రభుత్వ ఉక్కు మంత్రిత్వ శాఖ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ముఖ్యమంత్రి నివాసంలో చర్చలు జరిపింది. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి ప్యాకేజీని మంజూరు చేసిన తర్వాత తదనంతర పరిణామాలపైనా, తీసుకోవాల్సిన చర్యలపైనా ప్రధానంగా చర్చ జరిగింది. సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ... రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం(ఎస్పీఎఫ్)తో ప్లాంట్‌కు భద్రత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చినందుకు ఆయన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

మరోవైపు స్టీల్ ప్లాంట్ పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించడం, ప్రస్తుతం పనిచేస్తున్న 2 బ్లాస్ట్ ఫర్నేసులతో పాటు, 3వ ఫర్నేస్‌ను కూడా తిరిగి ప్రారంభించడం వంటి అంశాలను ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి చర్చించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ తో తమ రాష్ట్రానికి భావోద్వేగ అనుబంధం ఉందని, దీనిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. స్టీల్ ప్లాంట్ బలోపేతం చేసేందుకు తమ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని, ఆర్థిక సాయం ప్రకటించినందుకు ప్రధాని నరేంద్రమోదీకి, కేంద్రానికి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ సమన్వయంతో కలిసి పనిచేయాలని, ఉక్కు కర్మాగారానికి తిరిగి పూర్వ వైభవం తీసుకురావాలని చెప్పారు. ఇందుకు అవసరమైన సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తూనే ఉంటుందని హామీ ఇచ్చారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ నిర్వహణ వ్యయం తగ్గించుకోవడంతో సమర్థత, సామర్థ్యం పెంచుకోకపోతే ఆశించిన ఫలితాలు రావని అధికారులతో ముఖ్యమంత్రి అన్నారని ఆయన కార్యాలయం తెలిపింది. ఈ సమావేశంలో ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్, జాయింట్ సెక్రటరీ అభిజిత్ నరేంద్ర, ఎన్ఎండీ సీఎండీ అమితవ ముఖర్జీ, ఆర్ఐఎన్ఎల్ ఇన్చార్జ్ సీఎండీ అజిత్ కుమార్ సక్సేనా, మెకాన్ సీఎండీ ఎస్కే వర్మ, ఎంఎస్‌టీసీ లిమిటెడ్ సీఎండీ మనోబేంద్ర ఘోషల్ పాల్గొన్నారు.

**కావలసింది కాప్టివ్ మైన్ : కార్మిక సంఘాలు**

వైజాగ్ స్టీల్ ప్లాంట్ను బలోపేతం చేయడం పై ప్రభుత్వాలు ముందుకు రావడం సంతోషమే అయినా వైజాగ్ స్టీల్ ప్లాంట్ బతకాలంటే దానికంటూ ప్రత్యేకమైన గనుల కేటాయింపు జరగాల్సిందేనని వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగ కార్మిక సంఘాలు అంటున్నాయి. ప్యాకేజీలతో తాత్కాలికంగా అప్పులు తీరినా శాశ్వతం గా స్టీల్ ప్లాంట్ లాభాల్లోకి రావాలంటే ముడి ఖనిజ కేటాయింపు మాత్రమే మార్గమని వారు చెబుతున్నారు. ప్రభుత్వాలు కూడా అదే మాట చెబుతున్నాయి. ప్రభుత్వ కార్యాచరణ కూడా ఆ దిశగానే ఉండాలని ఆంధ్ర ప్రజల కోరిక.

# ఏటీం కార్డుల తరహాలో రేషన్ కార్డులు

**విజయవాడ, ఏప్రిల్ 2,పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రేషన్ కార్డులు జారీ చేసేందుకు టీడీపీ–జనసేన–బీజేపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. మే నెల నుంచి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఏటీఎం కార్డు సైజులో ఉండే కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను మంజూరు చేస్తామని వెల్లడించారు. ఈ కొత్త స్మార్ట్ రేషన్‌కార్డుల్లో క్యూఆర్ కోడ్, ఇతర సెక్యూరిటీ ఫీచర్లు ఉంటాయని నాదెండ్ల మనోహర్ తేల్చి చెప్పారు. కొత్త రేషన్ కార్డుల జారీ సహా వివిధ అంశాలపై ఏపీ సచివాలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాకు వివరించారు. ఈ స్మార్ట్ కార్డులో కుటుంబ సభ్యులకు సంబంధించిన అన్ని వివరాలు ఉంటాయని.. అది రేషన్ కార్డుగా కాకుండా ఫ్యామిలీ కార్డుగా ఉంటుందని తెలిపారు.ఇక రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులకు సంబంధించి కూడా మంత్రి నాదెండ్ల వివరించారు. రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యులను జోడించడం.. ఉన్నవారి పేర్లను తొలగించడం.. స్ప్లిట్ కార్డులు అప్లై చేసుకునేందుకు ఆప్షన్లు ఇస్తామని మంత్రి తెలిపారు. ఈ–కేవైసీ పూర్తైతే ఎంతమందికి రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని మనోహర్ చెప్పారు. ఈ నెలాఖరులోగా ఈ–కేవైసీ పూర్తి చేస్తామని.. ఆ తర్వాత కొత్త రేషన్ కార్డులపై దృష్టి సారిస్తామని వెల్లడించారు. మరోవైపు.. మంగళవారం నుంచే దీపం–2 రెండో విడత గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రారంభమైనట్లు మంత్రి వివరించారు.రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు తీసుకువెళ్లి తమ ధాన్యాన్ని విక్రయించుకోవచ్చని వెల్లడించారు. అదే సమయంలో వాట్సాప్ ద్వారా కూడా రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకునే అవకాశాన్ని కూటమి ప్రభుత్వం కల్పించినట్లు పేర్కొన్నారు. వాట్సాప్ ద్వారా 16 వేల మంది రైతులు ఇప్పటివరకు ధాన్యాన్ని విక్రయించారని తెలిపారు. రైతులకు గన్నీ బ్యాగుల కొరత లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రైతుకు భరోసా కల్పించేలా ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల అకౌంట్లలో నగదు జమ చేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం కన్నా 20 శాతం అధికంగా తాము ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు.రాష్ట్రంలో బియ్యం అక్రమ రవాణాలో 65 వేల మెట్రిక్ టన్నులను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. మిల్లర్ అసోసియేషన్‌తో కూడా సమావేశాలు పెట్టినట్లు చెప్పారు. కాకినాడలో 3 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి.. ఎప్పటికప్పుడు చెకింగ్ జరుగుతోందని వెల్లడించారు. స్కూళ్లు, హాస్టళ్లలో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# అలా అనకుండా ఉండాల్సింది: పంత్‌ను ఆడేసుకుంటున్న నెటిజన్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 లో లక్నో సూపర్ జయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ ఘోరంగా విఫలమవుతున్నాడు. ఆడిన మూడు మ్యాచ్ ల్లో ఒక్క మ్యాచ్ లోనూ ప్రభావం చూపలేకపోయాడు. తనపై ఎంతో నమ్మకముంచి మెగా ఆక్షన్ లక్నో రూ.27 కోట్ల రూపాయలకు పంత్ ను దక్కించుకుంది. అయితే పంత్ మాత్రం బ్యాటింగ్ తో కెప్టెన్ గాను విఫలమవుతున్నాడు. ఇప్పటివరకు మూడు మ్యాచ్ ల్లో కేవలం 17 పరుగులు మాత్రమే చేశాడు. తొలి మ్యాచ్ లో డకౌట్ కాగా.. ఆ తర్వాత వరుసగా 17, 2 పరుగులు చేశాడు. మంగళవారం (ఏప్రిల్ 1) పంజాబ్ సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో పంత్ కేవలం రెండు పరుగులు మాత్రమే చేసి ఔట్ కావడంతో అతనిపై ట్రోల్స్ వస్తున్నాయి.

**అసలేం జరిగిందంటే..?**


ఆక్షన్ జరిగే సమయంలో నాకు ఒకే ఒక టెన్షన్ ఉందని.. పంజాబ్ కింగ్స్ తనను కొంటుందని భయపడ్డానని పంత్ చెప్పుకొచ్చాడు. అయితే పంత్ ఈ మాటలను సరదాగా అన్నట్టు అర్థమవుతుంది. నిజానికి మెగా ఆక్షన్ ముందు అందరికంటే ఎక్కువగా పంజాబ్ కింగ్స్ వద్దే ఎక్కువ డబ్బు ఉంది. పంత్ కోసం పంజాబ్ భారీ మొత్తం వెచ్చించడానికి సిద్ధమైంది. అయితే పట్టు వదలకుండా లక్నో ఫ్రాంచైజీ పంత్ ను రూ. 27 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. ఐపీఎల్ చరిత్రలోనే ఒక ప్లేయర్ కు ఇది అత్యధిక శాలరీ కావడం విశేషం.

పంత్ సరదాగా అన్న మాటలను నెటిజన్స్ సీరియస్ గా తీసుకున్నారు. అతని ఓవర్ కాన్ఫిడెంట్ ఎక్కువ అని కామెంట్ చేస్తున్నారు. ఇక కొంతమంది పంజాబ్ జట్టును తక్కువగా అంచనా వేసి ఆ జట్టు చేతిలోనే ఘోరంగా ఓడిపోయారు అని చెప్పుకొచ్చాడు. తొలి రెండు మ్యాచ్ ల్లో విఫలమైన పంత్ మీద పెద్దగా విమర్శలు రాలేదు. కానీ పంజాబ్ మీద అతని పేలవ ప్రదర్శన అతన్ని ట్రోలింగ్ కు గురి చేశాయి. ప్రస్తుతం పంత్ సారథ్యంలోని లక్నో సూపర్ జయింట్స్ జట్టు ఆడిన మూడు మ్యాచ్ ల్లో ఒకటి గెలిచి రెండు ఓడిపోయింది.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. బ్యాటింగ్‌లో దుమ్మురేపిన పంజాబ్ కింగ్స్.. ఐపీఎల్-18లో రెండో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఛేజింగ్‌లో ప్రభ్‌సిమ్రన్ సింగ్ (34 బాల్స్‌లో 9 ఫోర్లు, 3 సిక్సలతో 69), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (30 బాల్స్‌లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 52 నాటౌట్), నేహల్ వాధెర (25 బాల్స్‌లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 43 నాటౌట్) దంచికొట్టడంతో మంగళవారం (April 1) జరిగిన మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్‌పై ఘన విజయం సాధించింది. టాస్ ఓడిన లక్నో 20 ఓవర్లలో 171/7 స్కోరు చేసింది. లక్ష్య ఛేదనలో పంజాబ్ కింగ్స్ 16.2 ఓవర్లలో 177 పరుగులు చేసి గెలిచింది.

# టెస్ట్ కాదు అంతకుమించి: జిడ్డు బ్యాటింగ్‌తో విసిగించిన పాక్ స్టార్ ప్లేయర్స్




**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ ప్రేమికులు అందరూ ప్రస్తుతం ఐపీఎల్ తో బిజీగా ఉంటే.. మరోవైపు పాకిస్థాన్ మాత్రం టెస్ట్ బ్యాటింగ్ తో విసుగు తెప్పించింది. బుధవారం (ఏప్రిల్ 2) న్యూజిలాండ్ తో జరిగిన మ్యాచ్ రెండో వన్డేలో పాక్ టాపార్డర్, మిడిల్ ఆర్డర్ బ్యాటింగ్ చేయడానికి ఇబ్బందిపడ్డారు. 293 పరుగుల లక్ష్యం ఎదురుగా కనిపిస్తున్నా జిడ్డు బ్యాటింగ్ ఆడారు. హామిల్టన్ వేదికగా సెడాన్ పార్క్ లో జరిగిన ఈ మ్యాచ్ లో పాకిస్థాన్ 84 పరుగుల భారీ తేడాతో ఓడిపోయింది. ఈ మ్యాచ్ లో ఛేజింగ్ చేస్తున్నప్పుడు పాక్ స్టార్ బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. భారీ లక్ష్య ఛేదనలో తొలి 10 ఓవర్లలో కేవలం 28 పరుగులు చేసి 3 వికెట్లు కోల్పోయారు. 15 ఓవర్లు ముగిసేసరికి 49 పరుగులకు సగం జట్టు పెవిలియన్ చేరింది. పవర్ ప్లే లో కివీస్ బౌలర్ల దెబ్బకు పాకిస్థాన్ బ్యాటర్ల దగ్గర సమాధానం లేకుండా పోయింది. ముఖ్యంగా పాక్ కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్ టెస్ట్ బ్యాటింగ్ ను గుర్తు చేశాడు. 27 బంతుల్లో కేవలం 5 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. ఇక ఓపెనర్ అబ్దుల్ షఫీక్ 11 బంతుల్లో ఒక పరుగు మాత్రమే చేయగా.. మరో ఓపెనర్ ఇమాముల్ హక్ 12 బంతుల్లో 3 పరుగులు చేసి పెవిలియన్ కు చేరాడు. తొలి మ్యాచ్ లో హాఫ్ సెంచరీ చేసి టచ్ లోకి వచ్చిన బాబర్ అజామ్ ఒక పరుగుకే ఔటయ్యి తీవ్రంగా నిరాశపరిచాడు. సల్మాన్ అఘా 15 బంతుల్లో 9 పరుగులు.. తయ్యబ్ తాహీర్ 29 బంతుల్లో 13 పరుగులే చేయగలిగారు. లోయర్ ఆర్డర్ లో ఫహీమ్ అష్రాఫ్, నజీమ్ షా పోరాడి హాఫ్ సెంచరీలు చేయడంతో పాకిస్థాన్ ఘోర ఓటమి నుంచి బయటపడింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 292 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ 208పరుగులకు ఆలౌట్ అయింది. ఈ విజయంతో న్యూజి లాండ్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 3 మ్యాచ్ ల వన్డే సిరీస్ ను 2-0 తేడాతో గెలుచుకుంది.

# రాజస్థాన్ రాయల్స్‌కు తీపి కబురు... సంజూ శాంసన్‌కు లైన్ క్లియర్

- ఐపీఎల్ కు ముందు సంజూ కుడి చేతి చూపుడు వేలికి గాయం
- గత 3 మ్యాచ్‌లలో కేవలం బ్యాటింగ్ మాత్రమే చేసిన వైనం
- తాజాగా ఫిట్‌నెస్ టెస్టుల్ని క్లియర్ చేయడంతో ఎన్‌సీఏ నుంచి గ్రీన్ సిగ్నల్
- వికెట్ కీపింగ్, కెప్టెన్సీ బాధ్యతల్ని చేపట్టేందుకు సంజూకు లైన్ క్లియర్




**హైదరాబాద్ పెన్ పవర్:** సంజూ శాంసన్ తిరిగి రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) కెప్టెన్‌గా మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. వికెట్ కీపింగ్, కెప్టెన్సీ బాధ్యతల్ని స్వీకరించేందుకు ఆయనకు బీసీసీఐ ఆమోదం తెలిపింది. ఈ ఏడాది ఐపీఎల్ కు ముందు కుడి చేతి చూపుడు వేలికి గాయం కావడంతో గత మూడు మ్యాచ్‌లలో సంజూ కేవలం బ్యాటింగ్‌కు మాత్రమే వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఫిట్‌నెస్ టెస్టుల్ని క్లియర్ చేయడంతో బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో వికెట్ కీపింగ్, కెప్టెన్సీ బాధ్యతల్ని చేపట్టేందుకు సంజూకు లైన్ క్లియర్ అయింది. కాగా, సంజూ శాంసన్ స్థానంలో గత మూడు మ్యాచ్‌లకు యువ ఆటగాడు రియాన్ పరాగ్ సారథ్య బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో రాజస్థాన్ ఒకటి గెలవగా, మరో రెండింటిలో పరాజయం పాలైంది.

# డ్రాగన్ బ్యూటీ క్రేజ్ తగ్గట్టుగానే..!

ఎన్ని సినిమాలు చేశామన్నది కాదు ఎప్పుడు పాపులర్ అయ్యామన్నది ముఖ్యం అన్నట్టుగా ఇండస్ట్రీకి వచ్చి ఎన్నాళ్లయ్యింది అన్నది కాదు. ఎప్పుడు క్రేజ్ తెచ్చుకున్నాం అన్నది హీరోయిన్స్ కి లెక్క ఉంటుంది. అలా చేస్తున్న సినిమాలతో సినిమా సినిమాకు తమ రేంజ్ పెంచుకునే వారిలో చాలామంది భామలు ఉండగా వారిలో కొత్తగా డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్ చేరింది. ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో అమ్మడు నటించగా ఆ సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది.ఐతే ఈ సినిమాలో ఆమె పర్ఫార్మెన్స్ కి అదిరిపోయే మార్కులు పడ్డాయి. డ్రాగన్ ముందు వరకు కయదు రేంజ్ వేరు. ఆ సినిమా రిలీజ్ అయ్యాక కయదు లెవెల్ మారిపోయింది. డ్రాగన్ హిట్ తో యూత్ లో కయదుకి సూపర్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఐతే డ్రాగన్ బ్యూటీ తన పాపులారిటీకి తగినట్టుగానే ప్లానింగ్ చేస్తుంది. ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. జాతిరత్నాలు సినిమా డైరెక్టర్, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరో కాబట్టి ఈ సినిమా తప్పనిసరిగా కయదుకి మంచి హిట్ ఇస్తుందని నమ్ముతున్నారు. ఇదిలాఉంటే అమ్మడు సోషల్ మీడియా లో కూడా సందడి చేస్తుంది.ఆడియన్స్ లో తనకు వచ్చిన ఈ ఐడెంటిటీని మరింత పెంచుకునేలా చేస్తుంది కయదు లోహార్. అమ్మడు ఇలా ఫోటో షేర్ చేస్తే చాలు అలా వైరల్ అయిపోతున్నాయి. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ అయితే కయదు అంటే చాలా క్రేజీగా ఉన్నారు. ఆల్రెడీ కయదు టాలెంట్ చూసే శ్రీవిష్ణు అల్లూరి సినిమాకు ఆమెకు తీసుకున్నాడు. కానీ ఆ సినిమా వర్క్ అవుట్ కాకపోవడంతో ఆమెను ఎవరు పట్టించుకోలేదు. డ్రాగన్ సినిమా సక్సెస్ తర్వాత శ్రీవిష్ణు అల్లూరి సినిమా వీడియోస్ ట్రెండ్ అయ్యాయంటే కయదుకి తెలుగులో ఉన్న ఫాలోయింగ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఐతే పాపులారిటీ అందరికీ వస్తుంది కానీ దాన్ని సక్సెస్ ఫుల్ కెరీర్ గా మలచుకోవడంలోనే కథానాయికల క్లవర్ నెస్ ఆధారపడి ఉంటుంది. అందుకే కయదు కూడా మంచి ప్లానింగ్ తోనే సినిమాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. మరి తెలుగులో అమ్మడికి వచ్చిన ఈ క్రేజ్ తో స్టార్ హీరోయిన్ రేంజ్ కి వెళ్లేలా తన సినిమాల సెలక్షన్ ఉంటుందా లేదా అన్నది చూడాలి.





అనన్య నాగల్లా తన అద్భుతమైన హెూలీ లుక్‌ను పంచు కుంది



మీనాక్షి చౌదరి పింక్ చీర మరియు అధునాతన ఆభరణాలలో స్టన్స్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com